RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 103 బుధవారం, మే 22, 2024 పేజీలు : 4

## రాయదుర్గంలో ఎన్ఐఎ దాడులు... ఉగ్రవాదులతో లింక్?

అమరావతి: ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే అనుమానతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఎన్ఐఎ అధికారులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా రాయదుర్గంలో జరిగింది. రాయదుర్గం పట్టణంలోని ఆత్మకూరు వీధిలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ నివాసం ఉంటున్నాడు. అతడి కుమారుడు సోహెల్ బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. సోహెల్ ఎస్‌బిఐ ఎకౌంట్‌కు భారీ మొత్తంలో డబ్బు జమ కావడంతో ఎన్ఐఎ అధికారులకు అనుమానం వచ్చింది. అతడి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించారు. యువకుడిని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు తరలించి ఉగ్రవాదులతో సంబంధాలపై ఎన్ఐఎ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఢిల్లీ ప్రజలు...
# పాకిస్థానీయుల్లా కనిపిస్తున్నారా?
: కేజ్రీవాల్



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా , ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మధ్య వాగ్వాదాలు జోరు పెరుగుతోంది. నరేంద్రమోడీ వారసుడిగా అమిత్‌షా ఎన్నికైన కారణం గానే ఆయన దురహంకారం ప్రదర్శిస్తున్నారని , తాజాగా కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ ప్రజలను పాకిస్థానీయులతో అమిత్‌షా పోలుస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్, రాహుల్‌వంటి నేతలు ఇండియా కంటే పాకిస్థాన్‌నే ఎక్కువగా మద్దతు చేస్తున్నారంటూ దక్షిణ ఢిల్లీలో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ మంగళవారం నాడు తిప్పికొట్టారు. అమిత్‌షా సోమవారం నాడు ఢిల్లీ వచ్చారని, ఆయన ర్యాలీకి 500 మంది కంటే తక్కువ మంది హాజరయ్యారని అన్నారు. అమిత్‌షా తన ప్రసంగంలో దేశ ప్రజలపై నోరు పారేసుకున్నారని, ఆమ్‌ఆద్మీ పార్టీకి మద్దతు ఇచ్చేవారు పాకిస్థానీయులంటూ మాట్లాడారని చెప్పారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు 62 సీట్లు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, 56 శాతం ఓటింగ్‌లో భాగం ఇచ్చారని, వారంతా పాకిస్థానీయులా ? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అలాగే పంజాబ్ ప్రజలు 117 సీట్లలో 92 సీట్లు ఆప్‌కే ఇచ్చారని, వారు పాకిస్థానీయులా అని నిలదీశారు. గుజరాత్, గోవా, ఉత్తరప్రదేశ్, అసోం, మధ్యప్రదేశ్,సహా దేశం లోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఆప్‌ను ఆదరించారని, వారు కూడా పాకిస్థానీయులా అని అమిత్‌షాకు కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం నాడు పూర్తయిన ఐదో విడత పోలింగ్ తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఇండియా కూటమికి 300 కు పైగా సీట్లు వస్తాయని సర్వేలన్నీ చెబుతున్నాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## ఆంధ్రలో వైసిపి... ఓడబోతుందా?



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జగన్ ఓటమి ఖాయమని పేర్కొన్నారు. తనకున్న పదేళ్ళ అనుభవంతో చెబుతున్నానన్నారు. దేశంలో ఎక్కడ ఎవరు గెలుస్తారో, ఎవరు ఓడుతారో తాను అంచనా వేయగలనని అన్నారు. జగన్ పార్టీ విషయంలో తన అంచనాలు తప్పవన్న ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ రోజున జగన్ మైండ్ బ్లాంక్ అవుతుందన్నారు. జూన్ 4న దిగ్భ్రాంతికర ఫలితాలు వస్తాయన్నారు. సెఫాలజిస్ట్ అంచనాలు ఎంత వరకు నిజమవుతాయో చూద్దాం. ప్రజల నాడి ఎవరూహించగలరు?

## భారత్‌కు...
# తొలి స్వర్ణం



కోబె(జపాన్) : వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాం పియన్ షిప్ పోటీల్లో భారత క్రీడాకారిణి సత్తా చాటింది. జరిగిన మహిళల 400 మీటర్ల టి20 కెటగిరీలో భారత్‌కు చెందిన దీప్తి జీవన్‌జీ 55.07 సెకెన్లలో పూర్తి చేసి స్వర్ణం కైవసం చేసుకుంది. ఇక క్వాలీఫైయింగ్ దశలో జీవన్‌జీ మహిళల 400 మీట ర్ల టి20 విభాగంలో కేవలం 56.18 సెకెన్లలోనే చేరుకొని ప్రపంచ రికార్డు సృష్టించి, ఫైనల్లో అడుగు పెట్టింది. గత ఏడాది పారిస్ లో జరిగిన ఛాంపియన్‌షిప్స్‌లో అమెరికాకు చెందిన బ్రెన్నా క్లార్క్ 55.12 సెకన్ల ప్రపంచ రికార్డును దీప్తి బద్దలు కొట్టింది. నాలుగో రోజు పోటీల్లో టర్కీకి చెందిన ఐసెల్ ఒండర్ 55.19 సెకన్లతో రెండో స్థానంలో ఉండగా, ఈక్వెడార్‌కు చెందిన లిజాన్‌షెలా అంగులో 56.68 సెకన్లతో మూడో స్థానంలో నిలిచారు. ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ట్రాక్ ఈవెంట్‌లలో భారత్‌కు తొలి స్వర్ణం లభించింది. అంతకుముందు పారా అథ్లెటిక్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో, మహిళల 200 మీటర్ల టి35 విభాగంలో భారత్‌కు చెందిన ప్రీతి పాల్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

## 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు...
# నిరుద్యోగ భృతి ఊసే లేదు : కేటీఆర్




నల్లగొండ : నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం – నల్లగొండ – వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 4 లక్షల 70 వేల మంది పట్టభద్రులు ఉన్నారు. మరి అరచేతిలో వైంకుఠం చూపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..? పదేండ్ల పాటు నిజాయితీగా పని చేసిన బీఆర్ఎస్‌కు ఓటెద్దామా..? ఒక గోల్డ్ మెడల్ సాధించి ప్రజాసేవకు అంకితమైన రాకేశ్ రెడ్డికి ఓటేద్దామా..? మీడియా, యూట్యూబ్ అడ్డం పెట్టుకుని దందాలు చేసే చీటర్లకు ఓటేద్దామా..? అనేది ఆలోచించాలని పట్టభద్రులకు కేటీఆర్ సూచించారు.

**మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు..**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. జాబ్ క్యాలెండర్ లేదు. మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ అంటున్నాడు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. ఉద్యోగాలు ఇచ్చామని డైలాగులు కొడితే నమ్మేందుకు మనం పిచ్చోళ్లామా..? కాంగ్రెస్ చెప్పిన 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు. మీ తరపున కొట్లాడాలి అంటే మాకు బలమివ్వాలి. కానీ బాకాలు ఊదేవాళ్లకు కాదు అని కేటీఆర్ చెప్పారు. ఈ ప్రభుత్వం ఐదు నెలల్లో అన్ని వర్గాలను మోసం చేసింది. ఐదు నెలల్లోనే ఐదేండ్ల అపఖ్యాతిని మూటగ్టటుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

# చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం

## రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి భరోసా



హైదరాబాద్: ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని, తాము వర్షాలకు తడిచిన ధాన్యం కూడా కొంటున్నామని, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని భట్టి చురకలంటించారు. 15 రోజులు ముందుగానే ధాన్యం కొంటున్నామని, గతంలో కంటే ఎక్కువగా 7215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరగకుండా చూస్తామని, చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా, నిశ్చింతగా ఉండాలని భట్టి స్పష్టం చేశారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, వాతావరణ శాఖ సూచనలను రైతులకు అందించాలని, వర్షసూచనపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇవ్వాలన్నారు. గాంధీభవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారిని ఆదుకుంటామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి సీరియస్ అయ్యారు. ఇది సరైన విధానం కాదని అన్నారు.

## రాజీవ్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ నివాళి



హైదరాబాద్: ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని సోమాజిగూడలో నేడు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 5 దశల్లో...
# 310 సీట్లు మావే
- అమిత్ షా



సంబల్‌పూర్/కియోన్‌ఝర్(ఒడిశా): లోక్‌సభ ఎన్నికలకు చెందిన ఐదు దశలు పూర్తయిన తర్వాత బిజెపి ఇప్పటికే 310 సీట్లు గెలుచుకుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బాబూ అధికారుల రాజ్యం) నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేసి కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడేందుకు అనుమతించాలని ఒడిశా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంబల్‌పూర్‌లో రెండు ఎన్నికల ప్రచార సభలలో ఆయన ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో ఒడిశాలో కమలం వికసిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆరవ విడత, ఏడవ విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత బిజెపి 400కి పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఒడిశాలో కొద్ది మంది అధికారుల చేతుల్లో అధికార పగ్గాలు ఉన్నాయని అమిత్ షా ఆరోపించారు.

## సంపాదకీయం

# లౌకికవాదాన్నీ వక్రీకరణ...!

రాజకీయ పార్టీలు, 2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడిముబ్బడిగా కురిపిస్తున్నాయి. అటు ఎన్డీఏ, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీఏ కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీఏ ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరట మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోదీ ఇటీవల నేనే అసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడటం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. అయితే బీజేపీ వాళ్లు అంబేద్కర్‌నే వక్రీకరించడానికి పూనుకున్నారు. కానీ ఆయనది లౌకికవాదం. ఆయన అన్ని మతాలకు స్వేచ్ఛను ఇస్తూనే మతం మారే హక్కులు కూడా ఆయనే కల్పించారు. కానీ బీజేపీ వారు అంబేద్కర్‌ను వక్రీకరించటంలో బీజేపీ వాళ్లు అంబేద్కర్ జీవించిన కాలం నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన బీజేపీ వాళ్లు, ఆర్‌ఎస్‌ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ఒక పార్లమెంట్ సభ్యుడు దగ్గర దగ్గర 70 లక్షల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటాడు. ఆ స్థానాల్లోకి బీజేపీ స్వాములను, యోగుల్ని, పారిశ్రామికవేత్తల్ని, బడా పెట్టుబడిదారులను, నేర చరిత్ర ఉన్న వారిని రంగంలోకి దించి పార్టీ పేరుతో ధనం కుమ్మరించి, మద్యం కుమ్మరించి, మత్తుమందుల ఆశ చూపి, ప్రజలను మభ్యపెట్టి గెలిచి పార్లమెంటు సభ్యులుగా వెళ్తున్నారు. వెళ్లిన వాళ్లు మళ్లీ ఆ నియోజకవర్గానికి రావడం లేదు. వారి వారి పరిశ్రమలను, వారి కాంట్రాక్టులను, తమ నల్ల డబ్బులను, తాము చేసే దుష్కృత్యాలను కాపాడుకోవడానికి పార్లమెంటు సభ్యత్వాన్ని వాడుకుంటున్నారు. ఈనాడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండడానికి ఇటువంటి పార్లమెంటు సభ్యులే కారణం. నిజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేని వారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంట్ నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు, రాష్ట్రాన్ని గురించి గానీ, నియోజకవర్గ సమస్యలను గురించి గానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. పార్లమెంట్‌లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది?, స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి?, కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి?, పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద రాజ్యాంగ పరంగా చర్చించే వాళ్ళు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంట్ భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపీలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చే స్థాయికి పార్లమెంట్ దిగజారింది. మత వేషధారణతో పార్లమెంటుకు హాజరవుతున్నారు. భారత రాజ్యాంగాన్ని వేషధారణలోను, భాషణలోను, ఆచరణలోను, నిరాకరించే ప్రయత్నాన్ని చేస్తున్నాయి బీజేపీ అనుబంధ సంఘాలు. అన్ని పార్టీలు ఓటు యొక్క సామాజిక ఆర్థిక విలువలను ప్రచారం చేయకుండా ఓటును కొనడం ద్వారా, ఓటును కొల్లగొట్టడం ద్వారా, ఓటును మత కుల నినాదాల ద్వారా, ఒత్తిడితో ఓటును తమకు అనుకూలంగా సాధించాలని చూస్తున్నారు. పెద్ద పెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్ళు, విజ్ఞత ఉన్నవారు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరగడమే! భారతదేశపు యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తు మందులు తీసుకుంటున్నారు. నల్ల మందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమొరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెర్రస్ వంటి వాటితో పాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకుని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు.

# 2028 కోసం బీజేపీ వ్యూహాత్మక అడుగులు

**హైదరాబాద్:** (తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు అన్ని పార్టీలకు అత్యంత కీలకంగా మారాయి. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం ప్రభుత్వ మనుగడపై ఉంటుందన్న చర్చ ఎక్కువగా ఉండటమే. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఎక్కవ సీట్లు వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఏ మాత్రం సహించని బీఆర్‌ఎస్ చీఫ్ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పారు. బీఆర్‌ఎస్ తరపున బీజేపీకి ఈ విషయంలో సాయం చేశారన్న గుసగుసలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. కొన్ని స్థానాల్లో బలహీన అభ్యర్థులను పెట్టడం.. కొన్ని స్థానాల్లో పెద్దగా ప్రచారం చేయకపోవడం వంటి వ్యూహాల ద్వారా బీజేపీకి మేలు చేశారని అంటున్నారు. కానీ ఇది బీజేపీతో ఒప్పందం చేసుకుని చేసింది కాదని .. బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ సొంత రాజకీయమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. ఎందుకంటే.. రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేయడం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్‌ఎస్ నేతలు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కు పరిమితంగా సీట్లు వస్తాయని.. ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరిస్తున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారని. ఫలితంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టిపోరాటం లోక్‌సభఎన్నికల్లో జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఒక్క సీటు ఎక్కువగా వస్తే అసలు కథ ప్రారంభమవుతుందని బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ భావిస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్‌ఎస్ ప్లాన్ ప్రకారం.. బీజేపీ ఎక్కువ సీట్లు సాధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసి.. బీఆర్‌ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కేసీఆర్ అనుకుంటున్నారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కూడా ఆకర్షించాలి. అలా చేసినా బీఆర్‌ఎస్ సాయంతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. చెడ్డ పేరు అంతా బీజేపీకి వస్తుంది. కానీ అధికారంలో బీఆర్‌ఎస్ కు భాగస్వామ్యం లభిస్తుంది. కేసీఆర్ ఇదే ఆలోచించారని అంటున్నారు. కానీ బీజేపీ ఈ విషయంలో అంత తేలికగా కేసీఆర్ ట్రాప్ లో పడే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని.. ఉన్న పళంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని కూలగొట్టేసి.. ఆ పార్టీతో కలిసి అధికారం చేపట్టాలని అనుకోకపోవచ్చనని చెబుతున్నారు. బీజేపీ ప్రథమంగా బీఆర్‌ఎస్ పైనే దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. బీఆర్‌ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. కిషన్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు . వచ్చే ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ ఉనికి ఉండదని అంటున్నారు. ఎన్నికల ఫలితాల్లో బీఆర్‌ఎస్ కనీస బలం చూపించలేకపోతే ముఖ్యంగా గట్టి ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్‌ఎస్ బలహీనపడుతుంది. క్రమంగా బీఆర్‌ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి చేరుతుంది బీజేపీ. తాము బలపడేందుకు అయినా.. బీఆర్‌ఎస్ పార్టీని బలహీనం చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్న పరిస్థితి ఉన్నట్లుగా తెచ్చేందుకు ప్రధానంగా కొంత కాలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం జోలికి వచ్చేందుకు బీజేపీ సిద్ధపడదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కారణంగా ఇవాళ కాకపోతే రేపైనా ప్రజలు ప్రభుత్వంపై తిరుగబడతారన్న భావన బీజేపీలో ఉంది. ఎంత అసంతృప్తి చెందితే బీజేపీకి అంత మేలు జరుగుతుంది.

# టీఎస్ ఈ సెట్ విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాల్లో బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో రెండో సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన టీఎస్ఈసెట్-2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు నేడు (మే 20) వెలువడ్డాయి. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి మధ్యాహ్నం 12.30 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ ఈసెట్ హాల్‌టికెట్ నెంబరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మే 6న నిర్వహించిన ఈ పరీక్ష కోసం మొత్తం 24,272 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 23,330 మంది పరీక్ష రాయగా.. 22,365 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 95.86 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బీఎస్సీ మాథ్స్ విభాగంలో పెద్దపల్లికి చెందిన యాదగిరి మొదటి ర్యాంక్ సాధించాడు. ఇక మీర్ ఐజాజ్ అలి రెండో ర్యాంక్ సాధించాడు. ఇక కెమికల్ ఇంజినీరింగ్‌లో విశాఖకు చెందిన బంక మనోహర్ మొదటి ర్యాంక్ సాధించాడు. ఈసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి అభినందనలు తెలియజేశారు. అర్హత సాధించిన అభ్యర్థులకు జూన్ 2 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈసెట్ పరీక్షను మే 6న మొత్తం 99 కేంద్రాల?లో నిర్వహించారు ఇందులో తెలంగాణ జిల్లాల్లో 48, హైదరాబాద్ రీజియన్‌లో 44, ఏపీలో 7 పరీక్షా కేంద్రాల?లో పరీక్ష నిర్వహించారు. మొత్తం 200 మార్కులకు ఆన్‌లైన్ విధానంలో రాతపరీక్ష నిర్వహించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, బీస్సీ మ్యాథమెటిక్స్ విభాగాలకు వేర్వేరుగా పరీక్ష నిర్వహించారు. పరీక్ష సమయం 180 నిమిషాలు (3 గంటలు). పాలిటెక్నిక్, బీఎస్సీ (మ్యాథ్స్) పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ర్యాంకుల ఆధారంగా నేరుగా ప్రవేశాలు కల్పిస్తారు. ఈసెట్ ఫలితాలు ఇలా చూసుకోండి..? ఫలితాల కోసం విద్యార్థులు మొదట ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి - ష్ట్రబిబిజూబ:// వఞవబి.బిబఇష్త్రవ.జీఇ.తిని? అక్కడ హోంపేజీలోని కింది భాగంగో కనిపించే "ఆనీలినిశ్రీనీజీట ఖీజీనిని అజీతీట" లింక్ మీద క్లిక్ చేయాలి.? ఆ తర్వాత వచ్చే పేజీలో అభ్యర్థులు తమ ఈసెట్ హాల్‌టికెట్ నెంబరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి 'ఎతివలి ఖీజీనిని ఇజీతీట' బటన్ మీద క్లిక్ చేయాలి.? ప్రవేశ పరీక్షకు సంబంధించిన ర్యాంకు కార్డు కంప్యూటర్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. ? విద్యార్థులు ఫలితాలు డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్రింట్ తీసి భవిష్యత్ అవసరాల కోసం భద్రపరచుకోవాలి. తెలంగాణలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం కోర్సుల్లో ప్రవేశాలకు డిప్లొమా, బీఎస్సీ విద్యార్థులకు నిర్వహించే 'టీఎస్ఈసెట్-2024' నోటిఫికేషన్ ఫిబ్రవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. ప్రవేశ పరీక్ష కోసం ఫిబ్రవరి 15న ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకాగా.. ఆలస్యరుసుములో ఏప్రిల్ 28 వరకు దరఖాస్తుల? స్వీకరించారు. ఏప్రిల్ 24 నుంచి ఏప్రిల్ 28 మధ్య దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించింది. ఈసెట్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 45 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజినీరింగ్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమెటిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 1 నుంచి సంబంధిత వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 6న ఈసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరిగింది. ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీరాం వెంకటేశ్ ఈసెట్ కన్వీనర్గా వ్యవహరిస్తున్నారు. ఈసెట్ ద్వారా బీఈ, బీటెక్, బీఫార్మసీ కోర్సు?లో లేటరల్ ఎంట్రీ ద్వారా సెకండియర్‌లో ప్రవేశాలు కల్పిస్తారు.

# ఆప్ కు మరో ముప్పు



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారింది. ఈ క్రమంలో ఇటీవల ఆప్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ తీసుకుని బయటకు వచ్చారు. అయితే ప్రస్తుతం ఇప్పటికీ బీజేపీ-ఆప్ మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీకి మరో కొత్త సమస్య ఎదురయింది. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ంంఖ ఫారెక్స్ నిబంధనలకు విరుద్ధంగా విదేశాల నుంది నిధులను పొందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హోం మంత్రిత్వ శాఖకు సమాచారం అందించింది. ఈ క్రమంలో మె?త్తంగా ఆప్ రూ.7.08 కోట్లను పొందినట్లు ఈడీ గుర్తించింది. 2014 నుంచి 2022 మధ్య కాలంలో కేజీవాల్ పార్టీకి ఈ నిధులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అందాయని తాజాగా వెల్లడైంది. ఆమ్ ఆద్మీ పార్టీ 2022 వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, న్యూజిలాండ్, యూఏఈ, కువైట్, ఒమన్ సహా మరిన్ని దేశాల నుంచి వివిధ దాతల నుంచి విరాళాల రూపంలో నిధులను పొందినట్లు ఈడీ పేర్కొంది. రాజకీయ పార్టీలకు విదేశీ విరాళాలపై ఉన్న ఆంక్షలను తప్పించుకునేందుకు ంంఖ తమ ఖాతాల పుస్తకంలో విదేశీ దాతల వాస్తవ గుర్తింపును దాచిపెట్టిందని ఈడీ దర్యాప్తుల్లో గుర్తించింది. విదేశాల నుంచి సేకరించిన నిధులన్నీ ఆప్ ఐడిబిఐ బ్యాంక్ ఖాతాకు జమ అయ్యాయని గుర్తించింది. ఢిల్లీ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌తో సహా ఆప్ నేతలు విదేశీ నిధులను స్వాహా చేసినట్లు గుర్తించినట్లు ఏజెన్సీ తెలిపింది. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఈఅఖీం) 2010, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని నిబంధనలను ఉల్లంఘిస్తూ.. విదేశీ దాతల ఐడెంటిటీలు, జాతీయతలను దాచిపెట్టడం, వివరాలు తప్పుగా ప్రకటించడం, తారుమారు చేయడం ద్వారా నిధులను సేకరించినట్లు కేంద్ర ఏజెన్సీ తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు, కార్యనిర్వాహకుల మధ్య ఈమెయిల్ సంభాషణ ద్వారా ఆరోపణలు రుజువైనట్లు ఈడీ పేర్కొంది. పార్టీ అమెరికా, కెనడాల్లో క్యాంపెయిన్ ద్వారా నిధులను సమీకరించి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ పాటించటంలో విఫలమైందని ఈడీ పేర్కొంది. దర్యాప్తు సమయంలో ఈడీ పరిశీలించిన డేటా ప్రకారం.. కేజ్రీవాల్ పార్టీకి విరాళాలను అనేక మంది దాతలు ఒకే పాస్‌పోర్ట్ నంబర్లు, ఒకే ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, క్రెడిట్ కార్డ్‌లను విరాళం అందించేందుకు వినియోగించినట్లు గుర్తించింది.

# 60 లక్షల మందే.. డిసైడింగ్ ఫ్యాక్టర్



**ఏలూరు, మే :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. 25 లోక్‌సభ స్థానాలతోపాటు, 175 అసెంబ్లీ స్థానాలకు ఒకేవిడతలో ఈసీ ఎన్నికలు నిర్వహించింది. మే 13న పోలింగ్ జరిగింది. రికార్డు స్థాయిలో 82 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ శాతం పెరగడంతో అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు నిదర్శనమని విపక్ష టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి లెక్కలు వేస్తోంది. పోటెత్తిన ఓటర్లు ప్రభుత్వానికి మద్దతుగా తరలి వచ్చారని వైసీపీ పేర్కొంటోంది. ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఆ 60 లక్షల మందే కీలకమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ఉన్నారు. ధనికులు విపక్ష కూటమి వైపు మొగ్గినట్లు, పేదలు వైపీసీ వైపు మొగ్గినట్లు పోలింగ్ సరళినిబట్టి విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే మధ్య తరగతి ప్రజలు ఎటువైపు ఉన్నారనేది మాత్రం కీలకంగా మారింది. రాష్ట్రంలో 60 లక్షల మధ్య తరగతి కుటుంబాలు ఉన్నాయి. వీరు వైసీపీ సర్కార్ మళ్లీ కావాలనుకున్నారా లేక అధికార పార్టీని గద్దె దించాలని అనుకున్నారా అనేదే కీలకంగా మారనుంది. రాష్ట్రంలో పేదలతోపాటు, మధ్య తరగతి ప్రజలకు కూడా వైసీపీ సర్కార్ సంక్షేమ పథకాలు అందిస్తోంది. పార్టీలకు అతీతంగా ప్రజల ఆర్థిక స్థోమత ఆధారంగా నవరత్నాలు అందుతున్నాయి. ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, అమ్మ ఒడితోపాటు రైతు భరోసా, పెన్షన్లు, అనేక పథకాలు అందుతున్నాయి. వీరంతా తమకు ఐదేళ్లు మేలు జరిగిందని భావిస్తే వారు వైపీసీవైపు మొగ్గు చూపుతారని అంటున్నారు. అయితే ఈ పథకాలు చంద్రబాబు కూడా కొనసాగిస్తానని ప్రకటించారు. వాటి లబ్ధి పెంచుతామని కూడా మేనిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో మధ్య తరగతివారు పథకాలు కొనసాగుతాయి కాబట్టి అధికారం మార్చాలని భావిస్తే.. టీడీపీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. మరి ఈ 60 లక్షల కుటుంబాలు ఎటువైపు మొగ్గుచూపాయనేది తెలియాలంటే జూన్ 4 వరకు వేచి ఉండాలి.

## ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### -ఐకేపీ సెంటర్ ని సందర్శించిన ఎమ్మెల్సీ




**జగిత్యాల:** ఐకెపి సెంటర్లకు ధాన్యం తరలించిన రైతుల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరపాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు వేగవంతం చేసి ఈ నెల 23 తేది లోపు ఐకేపీ సెంటర్లలో వడ్లు లేకుండా ప్రభుత్వం కొనుగోలు పూర్తి చెయ్యాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు, రైతులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల:** గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ. ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10.00 గంటల నుండి 3.00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు, స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## కవితకు జుడిషియల్ రిమాండ్



**హైదరాబాద్:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జుడీషియల్ రిమాండ్ ను కోర్టు మరింత పొడిగించారు. జూన్ 3 వరకూ కవిత రిమాండ్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టు అయి తీహార్ జైలులో కవిత రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో తీహార్ జైలు అధికారులు కవితను వర్చువల్ గా రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. దీంతో కోర్టు జూన్ 3 వరకూ రిమాండ్ ను పొడిగించింది. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత జుడీషియల్ రిమాండ్ గురించి విచారణ జరిగినట్లు తెలుస్తోంది. కవిత మార్చి నెలాఖరు నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ రెండు సంస్థలు కవితను అరెస్టు చేశాయి. మార్చి 15న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కవితను అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసింది. అప్పటికే తిహార్ జైలులో రిమాండ్ లో ఉన్న కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసింది. దీంతో రెండు దర్యాప్తు సంస్థల తరపున కవిత రిమాండ్ లో ఉన్నారు.కవిత బెయిల్ కోసం ఆమె తరుఫు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికి పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ అవుతూ ఉన్న విషయం తెలిసిందే.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన హరి కృష్ణ ను అభినందించిన ప్రభుత్వం విప్ లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల:** జిల్లాలోనిబుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన




పంచిత హరి కృష్ణ ఇటీవల జరిగిన ఇంటర్ నేషనల్ సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు.. ఈ మేరకు సోమవారం రోజున ధర్మపురిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్సాఫ్ట్ బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పంచిత హరి కృష్ణనీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

## మేడారం ఆలయ అధికారులు కీలక ప్రకటన




**మేడారం:** మేడారం తాడ్వాయి మేడారంలోని, వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఈ నెల 29. 30 తేదీల్లో మూసివేస్తున్నట్లు పూజారులు ప్రకటించారు. స్థల కేటాయింపుపై ప్రభుత్వం, దేవాదాయ అధికారుల తీరును నిరసిస్తూ ఆ తేదీల్లో ప్రాంగణం వద్ద ధర్నా నిర్వహించనున్నామని ఆదివారం వెల్లడించారు. 1993లో మేడారం జాతర భవిష్యత్తు అవసరాల కోసం వరంగల్‌లోని కేంద్ర కారాగారానికి ఎదురుగా 1000, గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఇందులో ఏడాది క్రితం భద్రకాళి, మెట్టుగుట్ట, మేడారం జాతర నిధులతో ధార్మిక భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని, స్థలాన్ని భద్రకాళి దేవస్థానం అధీనంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థలం వనదేవతలదని నిర్మాణ ఖర్చులను జాతర ఆదాయం నుంచి ఇస్తామని, స్థలం, భవనం అప్పగించాలని పూజారులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంత్రి సీతక్క, కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులకు వినతిపత్రాలిచ్చినా స్పందన లేకపోవడంతో గద్దెలు, ప్రాంగణానికి తాళాలు వేసి, ధర్నా నిర్వహించనున్నామని పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు తెలిపారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కు తోటి పోలీసుల చేయూత

**సిద్దిపేట:** సయ్యద్ సలీమ్ మొద్దీన్, హెడ్ కానిస్టేబుల్, 1995 బ్యాచ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. 1995 బ్యాచ్ మెంట్ మిత్రులందరూ కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి, సిద్దిపేట పట్టణం నసీర్ నగర్ సయ్యద్ సలీమ్ మొద్దీన్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ అధ్యక్షుడు మహ్మద్ పాషా, త్రీ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, బ్యాచ్ మెంట్ మిత్రులు శ్రీనివాస్ రావు, నర్సింగరావు, రాజమల్లు, ప్రభాకర్, అనిల్, రాజిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రులకు గర్వకారణం 'ఆంధ్రకేసరి'.....

టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు.టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండోయేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకమారు ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు.ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్కచేయని ఆంధ్రనాయకులలో మొదటివారు ప్రకాశం. 1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చాడు. అతని సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. శ్రీయుతులు ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు.''స్వరాజ్య'' పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం''అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి''రండిరా యిదె కాల్చు కొండిరా''అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగాడమ్మ. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల



సంక్షేమార్ధమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితుడయ్యాడు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి.ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమదశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి. ఆంధ్రజాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నెల 20వ తేదీన దివంగతు లయ్యారు.

# వృక్షో రక్షతి రక్షిత



మానవ మనుగడకు, సర్వజీవుల సుఖజీవనానికి వృక్ష సంపదను రక్షించాలని శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నారు. వృక్షాలను దేవతలుగా పూజించి, ఆదరించే దేశంలో వృక్ష సంపద రోజురోజుకూ తరిగిపోతోంది. 'క్షీరసాగర మథనం'లో 'కల్పవృక్షం' ఆవిర్భావం, 'రామాయణం'లో అడుగడుగునా చెట్ల వర్ణనలు, ప్రత్యేకతలను పురాణాల్లోనూ చెప్తారు. పర్ణశాల నిర్మాణవేళ లక్ష్మణునితో 'వృక్ష సంపద ఆవశ్యకతను' శ్రీరాముడు వివరించినట్లుగా రాస్తారు. 'కుమార సంభవం'లో చెట్ల రక్షణ కోసం పార్వతీదేవి పెద్దపులినే కాపలాగా కట్టి వేసిందని రాస్తాడు కాళిదాసు. 'భాగవతం'లోనూ వనాల వర్ణన మనసులను పరవశింపజేస్తుంది. నీడ, పూలు, ఫలరసాలు మాత్రమేకాక ప్రాణవాయువునూ నిరంతరం విడుదల చేస్తున్న చెట్లు జీవకోటికి గొప్ప మేలు చేస్తున్నాయి. వేలాది సంవత్సరాలు జీవిస్తూ, ఎంతోదూరం, నిరంతరం ఆక్సిజన్‌ను అందించే శక్తి ఈ మహావృక్షాలకు ఉంది. 'అవ్వకైనగాని గువ్వకైనను కాని/ తల్లి ఒడిగ చెట్టు తావునొసగు/ చెట్టు గుణములేదె? చెట్టంత మనిషికి' అంటాడో కవి. ప్రకృతి ఒడిలో పచ్చల హారం అని కొనియాడబడే ఈ మహా వృక్షాలు... మనిషి ఆశకు తమ ప్రాణాలను బలిపెడుతూ ఎండిన మోళ్ళవుతున్నాయి. పూలకొమ్మలతో, లేరెమ్మలతో, కొమ్మల్లోని గిజిగాడి గూళ్ళతో, నిలువ నీడలేని నిర్భాగ్యుల చిన్నారుల ఊయలలూపుతూ– మనిషి పోయినా, తరం మారినా నిరంతరంగా నిలబడేవి చెట్లు. 'పచ్చ చెట్టును గూల్చ మనసెట్టులొప్పెనో/ కరకు గుండెల కర్కశ మూకలు/ దుడుకు గుండెల ముష్కర మూకలు/ చెలగి చెండాడి తునిమి ముక్కలు చేసి/ పదును రంపాల పరపరా కోసి/ కూల్చినారే నిన్ను కర్తవ్యమూఢులై' అంటూ చెట్టు వేదనను వర్ణిస్తారో కవయిత్రి. ఇప్పుడు గూడు లేదు%ొ% ఆ చెట్టూ లేదు. చెట్టు మనిషి అత్యాశకు బలైందని తెలియని వెర్రి పిచ్చుక రోజూ వచ్చి వెతుక్కుని నిరాశతో వెనక్కి తిరిగిపోతున్న దృశ్యం నిత్యం కనిపిస్తూనేవుంది. మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపూ లేకుండా కొల్లగొడుతున్నాడు. మనిషి దురాశ పర్యావరణ కాలుష్యానికి కారణమౌతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది.

# డిజిటల్ యుగంలో కొలతలే అభివృద్ధికి సూచికలు......!




బరువు చూడాలన్నా, ఎత్తు కొలవాలన్నా, బిల్లు కట్టాలన్నా, డబ్బు లెక్కించాలన్నా, కరోనా పరీక్ష చేయించాలన్నా, కూరగాయలు కొనాలన్నా, నూనె తీసుకోవాలన్నా, బిపి/పల్స్/ఉష్ణోగ్రత / మధుమేహ వివరాలు తెలుసుకోవాలన్నా, ఫలసాయం అమ్మాలన్నా, కిరాణ సరుకులు/చెప్పులు/బట్టలు కొనాలన్నా, పెట్రోల్ నింపుకోవాలన్నా, గ్యాస్ కొనాలన్నా, ఒకటేమిటి ఏ కార్యం చేసినా, ఏది కొన్నా, ఏది అమ్మినా కొలతలు లేకుండా ఏ పని చేయడం సాధ్యపడదు. ఇలాంటి కొలతల ప్రాధాన్యతను గుర్తించిన 17 దేశాల అంతర్జాతీయ సమాజం 20 మే 1875న 'మీటర్ సదస్సు'ను నిర్వహించడం జరిగింది. ఘన, ద్రవ, వాయు పరిమాణాలను నిర్ణయించడానికి కొలతలు వినియోగించబడుతాయి. వైజ్ఞానిక సాంఘీక శాస్త్ర విభాగాలన్నీ కొలతల మీదనే ఆధారపడి ఉంటాయి. పారిశ్రామిక, పరిశోధనలు, ఆర్థిక లావాదేవీలు, కాలుష్య అంచనాలు, ఔషధ డోసులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపారాల్లో ప్రపంచ దేశాలన్నీ ఏకరూప యూనిట్లపై ఏకాభిప్రాయానికి రావాలని ఈ సదస్సులో తీసుకున్న తీర్మాణం నేటికీ సముచితంగా, అనుసరణీయంగా ఉన్నది. ఈ సదస్సు తీర్మానానికి గుర్తుగా ప్రతి ఏటా 20 మే రోజున 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం (వరల్డ్ మెట్రాలజీ డే)' నిర్వహించుట జరుగుతోంది. ఈ ఏడాది ప్రపంచ కొలతల దినం – 2024 నినాదంగా 'నేటి సరైన తూనికలు, కొలతలతోనే సుస్థిర భవిత' అనే అంశాన్ని తీసుకోవడమ జరిగింది. ఆరోగ్య పరిరక్షణ ప్రక్రియల్లో కొలతల ప్రాధాన్యత అనంతం. కొలతలశాస్త్ర వినియోగంతోనే ఆరోగ్యం సిద్ధిస్తూ, సుఖజీవనానికి దారి తీస్తుంది. జీవన ప్రమాణాలు పెరగడానికి, పర్యావరణ పరిరక్షణకు కొలతలు పునాదులుగా మారాయని మరువరాదు. 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' వేదికగా మన ఆరోగ్య పరిరక్షణ, జీవన ప్రమాణాల పెరుగుదలలో కొలతల ప్రాధాన్యతలను సాధారణ జనానికి వివరించడం జరుగుతుంది. కరోనా మహమ్మారి సంక్షోభ సమయంలో కూడా వైరస్ వ్యాప్తి, నిర్ధారణ పరీక్షలు, కేసులు, రికవరీలు, పాజిటివిటీ రేటు, మరణాల రేటు లాంటి విలువైన సమాచారం కొలతలశాస్త్రంతో మాత్రమే జరిగిందని తెలుసుకోవాలి. నేటి అత్యాధునిక డిజిటల్ యుగంలో కొలతలశాస్త్రం ప్రధాన భూమికను నిర్వహిస్తోందని నమ్మాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా యస్ఐ యూనిట్లు ఏకరూప ప్రమాణాలుగా పొడవును మీటర్లు, కాలాన్ని సెకన్‌లు, ద్రవ్యరాశిని కిలోగ్రామ్‌లు, ఉష్ణోగ్రతను డిగ్రీ కెల్విన్‌లు, పదార్థ పరిమాణాన్ని మోల్‌లు, ఎలక్ట్రిక్ కరెంట్‌ను ఆంపియర్లు, ల్యుమినస్ ఇంటెన్సిటీని కాండెలా యూనిట్లలో సూచించడం జరుగుతున్నది. భారతదేశంలో చేసిన 'లీగల్ మెట్రాలజీ ఆక్ట్, 2009' చట్టం ప్రకారం అమ్మకాలు, కొనుగోలు సందర్భాలలో తూనికలు, కొలతల ప్రాధాన్యత చాలా ఉంటుంది. కొలతల్లో మోసాలు, నకిలీ వస్తువులు, ఆహార కల్తీలు లాంటి వినియోగదారులకు జరిగే అన్యాయాలను నియంత్రించడానికి లీగల్ మెట్రాలజీ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. వాతావరణంలో ప్రతికూల మార్పులు, కరువుకాటకాలు, అకాలవర్షాలు, వడగాలుల విపరీతాలు, ఆహార కొరత, ఆహార వ్యర్థాలు, పోషకాహార అభద్రత లాంటి సమస్యలు నేడు ప్రపంచ మానవాళి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నిరుపేద నుంచి కుబేరుల వరకు అందరి జీవితాల్లో తూనికలు, కొలతల ప్రాధాన్యం ఉంటుందని గమనించి మార్కెట్ మోసాలను గుర్తిస్తూ, సరైన మార్గంలో అరికడుతూ, మోసాలు/కల్తీలు/నకిలీ వస్తువుల మాయాజాలాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అగత్యం ఏర్పడింది. ఈ విషయంలో ఏమరుపాటు ప్రజారోగ్యం, ఆర్థిక స్థితులపై తీవ్ర ప్రభావాన్ని చూపనుందని గమనించాలి. నిత్య జీవితంలో ఏ వస్తువులు కొన్నా, అమ్మినా సరైన కొలతలు ఉండేలా కొనుగోలుదారులు, అమ్మకం దారులు జాగ్రత్త పడాలి.

# కేరళలో కొనసాగుతున్న భారీ వర్షం....



**తిరువనంతపురం :** కేరళలో భారీ వర్షం కొనసాగుతోంది. పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. ఈ జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. తిరువనంతపురం, కొల్లాం, ఎర్నాకులం జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ (భారీ వర్షం), ఇతర జిల్లాల్లో ఎల్లో అలర్ట్ (భారీ వర్షం) 23వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రెడ్ అలర్ట్ జిల్లాల్లోని కొండ ప్రాంతాలు, పర్యాటక కేంద్రాల్లో రాత్రి ప్రయాణాలపై నిషేధం కొనసాగుతోంది. సముద్రంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున కేరళ తీరంలో చేపల వేటపై నిషేధం ఉంది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను కూడా తెరిచారు. మూజియార్-కాకి రహదారిపై కారు పడిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. బలమైన గాలులు, ప్రతికూల వాతావరణం ఉండే అవకాశం ఉన్నందున తదుపరి నోటీసు వచ్చే వరకు కేరళ తీరం నుంచి సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులను హెచ్చరించింది. రుతుపవనాలు మాల్దీవులు, దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రానికి చేరుకున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

## కాకలు తీరిన నాయకుడు...!


భారత దేశ రాజకీయాలను ఒంటి చేత్తో కొంతకాలం శాసించిన ఇందిరా గాంధీని స్వంత పార్టీ కాంగ్రెస్ నుండి బహిష్కరించింది ఎవరో తెలుసా? ఆయన అపార రాజకీయ అనుభవం కలిగిన నాటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఒక తెలుగు వారు కావడం విశేషం. ఆయనే రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిన దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి గుంటూరుకు చెందిన కాకలు తీరిన నాయకుడు కాసు బ్రహ్మానందరెడ్డి. ఆనాటి కాంగ్రెస్ పెటెంట్ సింబల్ అయిన ఆవుదూడ గుర్తు కనుమరుగు అయి, నిట్టనిలువునా రెండుగా చీలిన కాంగ్రెస్ చీలి పోయిన ఈ సంఘటన గురించి తెలుసు కోవాలంటే నాలుగు, అయిదు దశాబ్దాల క్రితం నాటికి వెళ్లాల్సిందే.. స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరాగాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు.అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగి, అలా ఎన్నికైన అతి కొద్ది మంది అధ్యక్షులలో ఆయన ఒకరు. దాంతో 1978 జనవరి 1న ఇందిరను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అప్పటి అధ్యక్షుడు కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అలా ఒక వర్గానికి ఇందిరాగాంధీ నాయకత్వం వహించగా, మరో వర్గానికి కాసు సారథ్యం వహించాడు. "ఇందిరా కాంగ్రెస్" కు పోటీగా ఆయన నేతృత్వంలోని పార్టీ ఆయన పేరుతోనే "రెడ్డి కాంగ్రెస్" గా రూపాంతరం చెందింది. కాసు బ్రహ్మానందరెడ్డి (జూలై 28, 1909 – మే 20, 1994) బ్రహ్మానందరెడ్డి 1909 జూలై 28 న గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన తూబాడు గ్రామంలో జన్మించారు. పన్నెండటవ ఏట విజయవాడ కాంగ్రెసు సదస్సుకు విచ్చేసిన మహాత్మా గాంధీని సందర్శించారు. గాంధీజీ బోధనలో ప్రభావితుడై జీవితాంతం గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సాహచర్యం, బోధనలు అతనిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపాయి. లా ప్రాక్టీసును పక్కనబెట్టి బ్రిటిషు వారిపై పోరాటానికి నడుం బిగించి, పలు మార్లుపోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1942లో బ్రిటిషు వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, గుంటూరు జిల్లాకు చెందిన తల పండిన రాజకీయ దురంధరుడు కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రి పదవులతో పాటు అనేక పార్టీ పదవులను నిర్వహించారు. జిల్లాబోర్డు సభ్యునిగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించి, మొదటి సారిగా 1946 లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్నాడు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సీపీఐ అభ్యర్థి కోలా సుబ్బారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఫిరంగిపురం నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1952నుండి 1956 వరకు రాష్ట్ర కాంగ్రెసు కమిటికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులంతా ఆంధ్రప్రదేశ్ లోనూ సభ్యులుగా కొనసాగారు. ఆ విధంగా బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడై, నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో పురపాలన శాఖ మంత్రిగా, దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ, ఆర్థిక శాఖలు నిర్వహించారు. 1964 ఫిబ్రవరి 29 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఉవ్వెత్తున ఎగసిన అప్పటి తెలంగాణ ఉ ద్యమం కారణంగా కాసు... 1971 సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. పీవీ నరసింహారావు సీఎం అయ్యారు. అలా కాసు, కేంద్రమంత్రి వర్గంలో 1974 వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టి, కమ్యూనికేషన్, హెూం, పరిశ్రమల శాఖలను నిర్వహించాడు. 1978 లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఫలితంగా రెడ్డి కాంగ్రెసును 1980 లో ఇందిరా కాంగ్రెసులో విలీనం చేశారు. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ పనులు కాసు హయాంలోనే పూర్తయ్యాయి. సాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నాగార్జున సాగర్ మొదటిదశ పూర్తి కాగానే, 1966 ఫిబ్రవరి ఆగస్టు 3న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత వరదాయిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన క్లియరెన్సుల మంజూరు, నిధులు సమకూర్చడానికి కాసు బ్రహ్మానంద రెడ్డి కృషి చేసారు. పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. అప్పట్లో ఎల్.ఐ.సి.నుంచి పది కోట్ల రూపాయల రుణాన్ని తీసుకుని బలహీనవర్గాల వారికి ఇళ్లు నిర్మించారు. ఆయన హయాంలో పంచాయతీ చట్టం అమలులోకి తెచ్చారు. కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన బ్రహ్మానందరెడ్డి 1994 మే 20 న హైదరాబాద్ లో మరణించారు.

## సెంట్రల్ గాజాపై దాడిలో 20 మంది మృతి



గాజాసిటీ: నెతన్యాహు తన సొంత వార్ క్యాబినెట్ నుండి విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఆయన . ప్రధాన రాజకీయ ప్రత్యర్థి బెన్నీ గాంట్జ్, యుద్ధానంతర గాజాపై అంతర్జాతీయ పరిపాలనతో కూడిన ప్రణాళికను జూన్ 8 నాటికల్లా రూపొందించకపోతే ప్రభుత్వం నుంచి వైదొలగుతానని హెచ్చరించారు.. మరో వైపు సెంట్రల్ గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆదివారం కూడా కొనసాగాయి. ఈ దాడుల్లో గడచిన 24 గంటల్లో 20 మంది దాకా చనిపోయారు. వీరిలో మహిళలు, పిల్లలే ఎక్కువగా ఉన్నారు. నెతన్యాహుకు బెన్నీ గాంట్జ్ ఇచ్చిన అల్టిమేటంతో నెతన్యాహు ఇరకాటంలో పడ్డారు. . గాంట్జ్ మద్దతు ఉపసంహరణ వల్ల ఆయన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి ప్రస్తుతానికి ఢోకా ఉండకపోవచ్చు. కానీ, దీని పర్యవసానాలు మున్ముందు చాలా తీవ్రంగా ఉండే అవకాశముందని పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇప్పుడే గనుక ఎన్నికలు జరిగితే నెతన్యాహుకు గాంట్జ్ చేతిలో ఓటమి ఖాయమని పలు ఒపీనియన్ పోల్స్ చెబుతున్నాయి. అప్పుడు అవినీతి కేసుల్లో నెతన్యాహు జీవితాంతం జైలు ఊచలు లెక్కబెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని పరిశీలకులు చెబుతున్నారు. తాజా పరిస్థితిపై .. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్ ఇజ్రాయెల్ అగ్ర నాయకుల నుంచి ఎప్పటికప్పుడు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. గత ఏడు మాసాల్లో భారీగా బాంబు దాడికి గురైన ఉత్తర గాజాలోని కొన్ని ప్రాంతాలను హమాస్ తిరిగి తన అధీనంలోకి తెచ్చుకుంది. .1948 అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం తరువాత సెంట్రల్ గాజాలో నెలకొల్పిన శరణార్థి శిబిరం నుసిరత్‌పై జరిగిన వైమానిక దాడిలో ఎనిమిది మంది మహిళలు, నలుగురు పిల్లలతో సహా 20 మంది చనిపోయారు.

## పతంజలికి మరో దెబ్బ



న్యూఢిల్లీ: పతంజలికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సోన్‌పాపిడి నాణ్యతా పరీక్షలో విఫలమవ్వడంతో ఆ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సహ ముగ్గురు వ్యక్తులకు పిథోర్‌గడ్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2019లో ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్‌లోని బెరినాగ్ మెయిన్ మార్కెట్‌లోని లిలాధర్ పథక్ దుకాణంలో పతంజలి నవరత్న ఇలాచీ సోన్ పాపిడి నాణ్యత గురించి ఆహార భద్రత ఇన్‌స్పెక్టర్‌కు సందేహం ఏర్పడటంతో స్వీట్ నమూనాలను సేకరించి రుద్రపూర్ టెస్టింగ్ లాబొరేటరీకి పరీక్షల కోసం పంపారు. నాణ్యతాలోపం ఉండటంతో రామ్‌నగర్‌లోని కనాహ జీ, హరిద్వార్‌లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌లకు నోటీసులు జారీ చేశారు. 2020 డిసెంబర్‌లో రుద్రపూర్‌లోని టెస్టింగ్ లాబొరేటరీ ఈ స్వీట్ నాణ్యత తక్కువగా ఉండటంపై రాష్ట్ర ఆహార భద్రతా విభాగానికి నోటీసు పంపింది. ఈ ఘటన తర్వాత వ్యాపారవేత్త లిలాధర్ పథక్, పంపిణీదారు అజరు జోషి, పతాంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్‌లపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ ముగ్గురికి రూ.5వేలు, రూ. పది వేలు, రూ. 25 వేలు చొప్పున జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

## రోజుకో అబద్ధం.. గంటకో విద్వేష బీజం..



చెన్నై : రాష్ట్రాల మధ్య ఘర్షణలు రేపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చౌకబారు ఎత్తుగడలు అవలంబిస్తున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ విమర్శించారు. ఎన్నికల సందర్భంగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మోడీ ప్రచారం చేస్తున్నారని, అయితే అది బిజెపికి ఏమీ ఉపయోగపడదని అన్నారు. 'ప్రధాని బాధ్యతారాహిత్యమైన ప్రసంగాలు చేస్తున్నారు. వాటిని అడ్డుకోవడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతోంది. వీటన్నింటినీ దేశ పౌరులందరూ దిగ్భ్రాంతితో, నిస్పృహతో చూస్తున్నారు' అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మోడీ ఊహాజనిత కథలు, పుట్టెడు అబద్ధాలు వల్లె వేస్తున్నారని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రజలను ఉద్దేశించి దక్షిణాది ప్రజలు అమర్యాదకరంగా మాట్లాడుతున్నారంటూ మోడీ చేసిన ఆరోపణను ఆయన తోసిపుచ్చారు. ప్రధాని పదవి హుందాతనాన్ని మోడీ మరచిపోయారని, ప్రతి రోజూ ఒక కొత్త అబద్ధం చెబుతున్నారని, గంట గంటకూ విద్వేషపు విత్తనాలు నాటుతున్నారని విమర్శించారు. వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలు, షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లపై అమలులో ఉన్న 50% పరిమితిని ఎత్తివేయాలని తమిళనాడు, సామాజిక న్యాయం కోసం పనిచేసే రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయని గుర్తు చేశారు. ఈ డిమాండ్‌ను ఇప్పుడు జాతీయ స్థాయిలో లేవనెత్తుతున్నామని, దీనికి కాంగ్రెస్, ఇండియా బ్లాక్ మద్దతు ఇచ్చాయని చెప్పారు. 'ఉత్తరప్రదేశ్ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే ఈ విషయంపై ప్రధాని ఎప్పుడైనా మాట్లాడారా? ఏదైనా గ్యారంటీ ఇచ్చారా?. లేదు. కానీ ఆయన విద్వేషాలను త్వరగా వ్యాప్తి చేయడంలో నిమగమయ్యారు' అని స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ వార్తలను బిజెపి సమర్థిస్తోందని, ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తూ యూట్యూబర్ మనీష్ కశ్యప్ ఉదంతాన్ని ప్రస్తావించారు. మోడీ విద్వేష ప్రచారం విఫలమైందని, తన పది సంవత్సరాల పాలన గురించి ఆయనకు చెప్పుకునేందుకు ఏమీ లేదని అన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రధాని నీరుకారిస్తే పేదలకు శత్రువుగా మారిపోతారని చెప్పారు.

## కూలిన ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్..... రైసీ పరిస్థితిపై ఆందోళన




**టెహ్రాన్ :** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీని తీసుకుని వెళ్తన్న హెలికాప్టర్ అజర్‌బైజాన్ రిపబ్లిక్ సరిహద్దుల్లోని ఓ మారుమూల ప్రాంతంలో కూలిపోయింది. అయితే, ఈ ప్రమాదం నుంచి రైసీ బయటపడ్డారా లేదా అనేది ఇంకా స్పష్టం కాలేదు. దట్టమైన పొగ మంచు వల్ల హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్‌కు యత్నించగా ఈ ప్రమాదం చోటచేసుకున్నట్లు ఇరాన్ ఆంతరంగిక భద్రతా మంత్రి అహ్మద్ వహిదీని ఉటంకిస్తూ జాతీయ టెలివిజన్ తెలిపింది. ఇరాన్ అధ్యక్షుడు అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్‌తో కలసి తూర్పు అజర్ బైజాన్‌లో ఒక డ్యామ్‌ను ఆదివారం ప్రారంభించాల్సి ఉంది. ఇందుకోసం పత్యేక హెలికాప్టర్‌లో రైసీ బయల్దేరి వెళుతుండగా వాయువ్య ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు జాతీయ టెలివిజన్ తెలిపింది. హెలికాప్టర్‌లో . ఆయన వెంట ఇరాన్ , విదేశాంగ మంత్రి హుస్సేని అమీర్ అబ్దుల్లాహియాన్, తూర్పు అజర్ బైజాన్ రాష్ట్ర గవర్నరు, తబ్రిజ్ మత పెద్ద ఉన్నట్లు అధికారిక మీడియా తెలిపింది. హెలికాప్టర్ కూలిపోయిన ప్రాంతం అజర్ బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా పట్టణానికి సమీపంలో ఉంది. ఇది ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 600 కి.మీ దూరంలో ఉంది.

## ప్రజల్లోకి దూసుకెళ్తూ.. బీజేపీకి చెమటలు పట్టిస్తూ



రాంచీ: జారండ్‌లో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బీజేపీ, జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) పార్టీల మధ్య పోటీ చాలా ఘోరంగా ఉంది. ఆదివాసీలకు న్యాయం, బీహార్ భూస్వామ్య పద్ధతులకు వ్యతిరేకంగా జార?ండీ గుర్తింపును ప్రకటించటం వంటి పోరాటాల నుంచి జేఎంఎం ఉద్భవించింది. అయితే మతమార్పిడి వంటి భావోద్వేగ సమస్యలపై ఆదివాసీలు, హిందూ కుల సమూహాలను ముస్లింలకు వ్యతిరేకంగా ఉంచటం, ఆహారపు అలవాట్లు, విశ్వాస ఆధారిత అంశాల ద్వారా బీజేపీ క్రమంగా రాష్ట్రంలో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. అయితే, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టు కావటంతో ఆయన సతీమణి కల్పనా సోరెన్ తొలి సారి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. గండేలోని అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో ఈ స్థానం మరోసారి ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇటీవలి వరకు గృహిణిగా ఉన్న కల్పన రాజకీయ జీవితానికి దూరంగా ఉన్నారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆమె భర్తను అరెస్టు చేసిన తర్వాత పరిస్థితులు మారాయి. ఆమె ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో జార?ండ్‌లోని ఎంపీ స్థానాలతో పాటు గండే అసెంబ్లీ స్థానానికీ ఉప ఎన్నికల జరగనున్నది. తిరిగి గతేడాది డిసెంబర్‌లో హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేయవచ్చనే పుకారు ఊపందుకోవటంతో జేఎంఎం నాయకుడు సర్ఫరాజ్ అహ్మద్ అకస్మాత్తుగా తన గండే అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. హేమంత్‌ను అరెస్టు చేస్తే.. ఆయన స్థానంలో కల్పన ముఖ్యమంత్రి అవుతారనీ, ఆరు నెలల వ్యవధిలో ఎన్నిక కావాల్సి ఉంటుందని బీజేపీ ఈ పరిణామాలపై ఆరోపణలు చేసింది. ఈ ఏడాది మార్చిలో అహ్మద్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, ఈ ఏడాది హేమంత్ సొరెన్ అరెస్టు అనంతరం.. కల్పనకు పగ్గాలు అప్పజెప్పాలని జేఎంఎం పార్టీ నాయకత్వం నిర్ణయించింది. గండేలోని అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో ఈ స్థానం మరోసారి ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇటీవలి వరకు గృహిణిగా ఉన్న కల్పన రాజకీయ జీవితానికి దూరంగా ఉన్నారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆమె భర్తను అరెస్టు చేసిన తర్వాత పరిస్థితులు మారాయి. ఆమె ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

# నిద్రలేమితో ఇబ్బంది పడుతున్నారా......




నిద్రలేమి ఏ వ్యక్తికైనా మానసిక క్షోభను కలిగిస్తుంది. అలాగే శారీరక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల, మానసిక స్థితి చికాకుగా మారుతుంది. ఒత్తిడి పెరుగుతుంది. అంతే కాదు తగినంత నిద్ర లేకపోతే ఊబకాయం కూడా పెరగడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా వ్యక్తి అనేక తీవ్రమైన వ్యాధులకు గురవుతారు. కాబట్టి ప్రతి రోజూ తగినంత నిద్ర పొందడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో, పని, ఫోన్ వినియోగం లేదా పార్టీ మొదలైన వాటి కోసం రాత్రిపూట మేలుకోవడం ఆరోగ్యానికి చాలా హానికరమైన ఆధునిక జీవనశైలి సంస్కృతిగా మారింది. రాత్రి పడుకునేటప్పుడు నిద్రలో తరచుగా ఆటంకాలు ఎదురవుతున్నా లేదా పడుకున్న తర్వాత కూడా నిద్రపోలేకపోతే కొన్ని చిట్కాలను పాటించవచ్చు. మీరు రాత్రిపూట మీ ఫోన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకున్నట్లయితే మీ నిద్ర విధానం చెదిరిపోతుంది. చాలా సార్లు, ఫోన్ ఆన్ చేసిన తర్వాత నిద్రపోరు. ఎందుకంటే స్క్రీన్ నుంచి వెలువడే కాంతి మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. దీని కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. రాత్రి నిద్రించడానికి 1 లేదా 2 గంటల ముందు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌ని దూరంగా ఉంచండి. స్క్రీన్ టైమింగ్ తక్కువగా ఉండేలా ప్రయత్నించండి. నిద్రను ప్రోత్సహించడానికి మీరు ఉదయం అశ్వగంధ టీని త్రాగవచ్చు. రాత్రి చామంతి టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీ మెలటోనిన్ (నిద్రకు అవసరమైన హార్మోన్)ను పెంచడమే కాకుండా ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది. దీంతో ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారు. మీరు నిద్రలేమి సమస్యతో ఇబ్బంది పడుతుంటే, ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం అలవాటు చేసుకోండి. దీనితో మీరు పూర్తిగా ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండగలుగుతారు. అదే సమయంలో ఇది శరీరంలో కార్టిసాల్, మెలటోనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. దీని కారణంగా మనం నిద్రలేమి సమస్య నుంచి బయటపడవచ్చు. మంచి నిద్ర కోసం, మీరు పడుకునే ముందు బెడ్ పై బలాసనా చేయవచ్చు. ఇది మనస్సును రిలాక్స్ చేయడంలో సహాయపడుతుంది. అంతే కాదు మంచం మీద మాత్రమే శ్వాస తీసుకోండి. ఈ యోగాసనంలో చేతులు, కాళ్ళ పూర్తిగా వదులుగా ఉంటాయి.

# హై హీల్స్ ధరించడం.. ఇంత ప్రమాదమా...?



మనలో చాలామంది హై హిల్స్ ధరించడం చాలా స్టైలిష్ గా ఉంటుందని అందాన్ని కూడా పెంచుతుందని భావించి ఎక్కువగా వీటిని వేసుకుంటూ ఉంటారు మహిళలు.. అయితే ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు.అందుకు కారణం మన శరీరంలో చాలా చోట్ల నొప్పి అనుభవించాల్సి ఉంటుందట.. చాలామంది వైద్యులు హై హీల్స్ వాడకాన్ని తగ్గించాలని మహిళలకు సూచిస్తూ ఉన్నారు.. హై హీల్స్ ధరించడం వల్ల చాలా ఇబ్బందులను కూడా ఎదుర్కొంటారని అందుకు కారణలు కూడా తెలియజేశారు. ముఖ్యంగా హై హీల్స్ ని వేసుకున్నప్పుడు బ్యాలెన్స్ చేయలేరని దీనివల్ల వీపులో వాపు, నొప్పి వస్తుందని తెలియజేస్తున్నారు.. హై హీల్స్ ధరించడం అందంగా కనిపించిన.. ముఖ్యంగా మడమలకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని.. పాదాలలో నొప్పిని కూడా కలిగిస్తాయని కాలి మడమ వంపు అరికాలి లేదా కాలివేల మధ్య కూడా చాలా ఇబ్బందులు తలెత్తలా చేస్తాయని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. హై హీల్స్ ధరించడం వల్ల వెన్నునొప్పి చాలా తీవ్రంగా వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే ఎముకల పైన మోకాళ్ళ పైన చాలా ప్రభావాన్ని సైతం చూపిస్తుందట. ముఖ్యంగా హై హీల్స్ వేసుకోవడం వల్ల మోకాలి కీలు పైన భారీ ఒత్తిడి ఏర్పడుతుందని దీనివల్ల త్వరగా నే మోకాళ్ల నొప్పులకు కూడా దారితీస్తుందని తెలుపుతున్నారు.. అలాగే నడుము, తుంటి చుట్టునొప్పి కలిగేలా చేస్తాయని కీళ్ల నొప్పులు కూడా త్వరగా ఏర్పడతాయని.. అలాగే కండరాలలో నొప్పి కూడా కలుగుతుందని అరికాళ్ళలో మంటలు కూడా కలిగిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.. కొన్ని సందర్భాలలో ఈ ప్రెషర్ కి తలనొప్పి కూడా చాలా ఎక్కువగా వస్తుందని తెలియజేస్తున్నారు.

# మేకపాలు తాగడం వల్ల లాభాలు



సాధారణంగా మనం ప్రతిరోజు తాగే పాలలో కేవలం గేదె పాలు, ఆవు పాలు మాత్రమే ఎక్కువగా తాగుతూ ఉంటాము.. చాలామంది మేకపాలు తీసుకోవడం కూడా జరుగుతూ ఉంటుంది.అయితే మేక పాలు తాగడం వల్ల కూడా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి చూద్దాం. మేక పాలు తాగడం వల్ల సులువుగా అవి జీర్ణం అవుతాయి.. ముఖ్యంగా ఇవి ఎన్నో రకాల ప్రోటీన్స్ కలిగి ఉంటాయి.. గేదె పాల కంటే మేక పాలు మరింత శ్రేష్టమైనవిగా చెప్పవచ్చు. మేక పాలల్లో చాలా తక్కువ కొవ్వు పదార్థాలు కలిగి ఉంటాయి. అలాగే ఇందులో చాలా పోషకాలు కూడా కలిగి ఉంటాయి.. మేక పాలలో క్యాల్షియం కూడా చాలా ఎక్కువ మోతాదులోనే లభిస్తుంది. శరీరానికి బలంగా ఉంచడంలో మేకపాలు చాలా కీలకమైన పాత్రలు పోషిస్తాయి. మేక పాలలో విటమిన్స్ పుష్కలంగా ఉండటమే కాకుండా పొటాషియం ,ఫాస్ఫరస్ ఖనిజాలు కూడా లభిస్తాయి.మేక పాలు తాగడం వల్ల శరీరానికి వెంటనే ఇమ్యూనిటీ బూస్ట్ కూడా అందిస్తుంది... ఇందులో విటమిన్ ఏ ఉండడం వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్ రాకుండా అడ్డుకుంటుంది. తరచూ మేకపాలు తాగడం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థ కూడా చాలా బలపడుతుందట.చర్మం పైన మచ్చలు ఉన్న లేకపోతే రఫ్ గా ఉన్న మేకపాలతో మసాజ్ వంటివి చేస్తే ఇందులో ఉండే ఖనిజాలు చర్మం పైన హైడ్రేటుగా మారి మృదువుగా చేస్తాయి.

# వీటిని తింటే రక్తహీనత తగ్గుతుంది....?



మన బాడీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మనకు అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఖచ్చితంగా చాలా అవసరం. వాటిల్లో ఐరన్ అనేది ఖచ్చితంగా చాలా అవసరం. ఐరన్ మన శరీరానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుంది.ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇంకా అలాగే రక్తం ఎక్కువగా తయారయ్యేలా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయం చేస్తుంది. అందువల్ల ఐరన్ ఉండే ఆహారాలను మనం ప్రతి రోజూ ఖచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఐరన్ వేటిలో ఉంటుంది? అని మీరు సందేహ పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇప్పుడు చెప్పబోయే ఈ గింజలను ప్రతి రోజూ తింటే చాలు, దాంతో మన శరీరానికి ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. దీని వల్ల పైన తెలిపిన ప్రయోజనాలు మన శరీరానికి కలుగుతాయి. ఇక ఐరన్ అధికంగా ఉండే ఆ గింజలు గురించి ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం.అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే రక్త హీనత సమస్య ఈజీగా మాయం అవుతుంది. దీంతో బాడీకి ఐరన్ లభిస్తుంది. ఇది మనల్ని ఎంతో ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే పొద్దుతిరుగుడు విత్తనాలను కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటి ద్వారా కూడా మనకు ఐరన్ లభిస్తుంది. 1 ఔన్సు పొద్దు తిరుగుడు గింజలను తింటే సుమారుగా 1.4 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. దీంతోపాటు విటమిన్ ఇ, మెగ్నిషియం, సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా లభిస్తాయి.నువ్వులను రోజూ తినడం వల్ల కూడా మనకు ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ నువ్వులను తిన్నా చాలు 1.3 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. అలాగే క్యాల్షియం, మెగ్నిషియం, కాపర్ కూడా మనకు నువ్వుల ద్వారా లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయపడతాయి.అలాగే ఐరన్ ఎక్కువగా ఉండే గింజల్లో గుమ్మడికాయ గింజలు కూడా ఒకటి. ఒక ఔన్సు గుమ్మడికాయ విత్తనాలను తింటే 2.5 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. మనకు రోజుకు కావల్సిన ఐరన్‌లో ఇది 14 శాతంగా ఉంటుంది. అందువల్ల రోజూ ఈ గింజలను తినాలి. దీంతో మనకు మెగ్నిషియం, జింక్, ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కాబట్టి ప్రతి రోజూ గుమ్మడి గింజలను తినాలి. ఇక ఐరన్ అధికంగా ఉండే ఆ గింజలు గురించి ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం.


# ఈ టీ తాగితే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు..?



మనలో చాలా మందికి టీ తాగనిదే రోజు గడవదు. అయితే సాధారణ టీ హెల్త్ కి అంత మంచిది కాదు. దానికి బదులు కరివేపాకు టీ తాగితే చాలా హెల్తీగా ఉంటారు. అదెలా చేసుకోవాలి?దానివల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ముందుగా మీరు ఒక గిన్నెలో నీరు పోసి మరిగించండి. నీరు మరిగిన తర్వాత, కరివేపాకు ఆకులను వేసి 2 నిమిషాలు ఉడికించాలి. స్టవ్ ఆఫ్ చేసి, టీని 5 నిమిషాలు నానినట్లు ఉంచండి. టీని వడగట్టి, ఒక కప్పులోకి పోయాలి. రుచికి తగినట్లుగా తేనె లేదా నిమ్మరసం కలపండి. వేడిగా లేదా గోరువెచ్చగా తాగండి.


ఇందులో ఒక చిన్న ముక్క అల్లం లేదా 2-3 యాలకులను కూడా వేసి ఉడికించవచ్చు.మీరు టీని మరింత గాఢంగా చేయాలనుకుంటే, మీరు ఎక్కువ కరివేపాకు ఆకులను ఉపయోగించవచ్చు.టీని వడగట్టడానికి, మీరు ఫిల్టర్ లేదా సన్నని గుడ్డను ఉపయోగించవచ్చు.ఈ కరివేపాకు టీని రోజుకు ఒకసారి లేదా రెండుసార్లు తాగవచ్చు.కరివేపాకు టీ ఒక రుచికరమైన , ఆరోగ్యకరమైన పానీయం, ఇది అనేక ప్రయోజనాలను అందిస్తుంది.రక్తం పలుచబడే మందులు వాడే వ్యక్తులు కూడా కరివేపాకు టీని తాగడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి.అలాగే గర్భిణీ స్త్రీలు లేదా పాలిచ్చే మహిళలు కరివేపాకు టీని తాగడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ఈ టీ తాగడం వల్ల జుట్టు రాలకుండా ఉంటుంది. అలాగే ఆరోగ్యంగా , ఒత్తుగా పెరుగుతుంది. దీని వల్ల ఎలాంటి జుట్టు సమస్యలు కలగకుండా ఉంటుంది. కరివేపాకు టీ ఒత్తిడి, ఆందోళనలను కూడా తగ్గిస్తుంది. ఇది ఒక రిలాక్సెంట్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా మహిళలు రుతుస్రావ నొప్పిని తగ్గిస్తుంది. ఇది రుతుస్రావ నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ టీతో అధిక బరువు సమస్యకు చెక్ పెట్టవచ్చు. శరీరంలోని కొవ్వును కరిగించడంలో ఎంతో సహాయపడుతుంది. అలాగే ఆహారాని త్వరగా జీర్ణం చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. దీని వల్ల చర్మానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తుంది.

# అతిగా చక్కెర తింటున్నారా.....!



చక్కెర అంటే ఇష్టపడని వారు ఉండరు. అయితే ఇది లిమిట్‌గా తింటే ఎలాంటి ప్రమాదం ఉండదు కానీ, అతిగా తింటే మాత్రం ముప్పు తప్పదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వైట్ షుగర్ అతిగా తీసుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంట. అందువలన వైద్యులు వైట్ షుగర్‌కు చాలా దూరంగా ఉండాలని చెప్పుకొస్తుంటారు. కాగా, అతిగా షుగర్ తినడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. దీని వలన కలిగే ఇబ్బందులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.అధికంగా వైట్ షుగర్ తీసుకోవడం వలన అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోందంట. దీని వలన మన మెదడులోని డొపమైన్ విడుదలకు కారణం అవుతోంది. దీంతో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట.

# ఉదయం లేవగానే తల నొప్పి వస్తోందా....!



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మారుతున్న జీవనం విధానం కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రజెంట్ చాలా మంది బిజీ బిజీగా ఉండటంతో సమయానికి ఆహారం తీసుకోకపోవడం, సరిగా నిద్ర లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం వంటి ఎన్నో కారణాల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. మార్నింగ్ లేచి హడావుడిగా ఆఫీస్‌కి బయలుదేరతారు. ఆఫీస్ అయిపోయాక మళ్లీ ఇంటికి వచ్చి రాత్రింత ఫోన్ చూస్తు గడుపుతారు. ఇక శరీరానికి కావల్సిన విశ్రాంతి లేక అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ క్రమంలో నిద్రలేమి, మానసిక ఒత్తిడి, బద్ధకం, అలసట వంటి ఎన్నో సమస్యలు వస్తాయి. చాలా మంది ఉదయం నిద్ర లేవగానే తల నొప్పితో బాధపడుతూ ఉంటారు. ఉదయం నిద్ర లేవగానే బ్రష్ చేసిన కూడా కొందరికి తల నొప్పి వస్తుంది. మరికొందరికి అయితే మార్నింగ్ లేస్తే ఆ రోజంతా తల నొప్పి ఉంటుంది.

గరుడ వార్త
బుధవారం, మే 22, 2024



# గాడ్‌ఫాదర్ దర్శకుడితో ఇంకోసారి చిరంజీవి

చిరంజీవి 'గాడ్‌ఫాదర్' సినిమా చూసినవారందరూ దర్శకుడు మోహన్‌రాజా స్టైలిష్ మేకింగ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. చిరంజీవిని 'గాడ్‌ఫాదర్'గా చూపించడంలో వందశాతం సఫలీకృతుడయ్యారు డైరెక్టర్ మోహన్‌రాజా. అందుకే ఫలితానికి అతీతంగా అతనిపై ప్రశంసల వర్షం కురిపించారు మెగాస్టార్. ఆ ఇష్టంతోనే మరో అవకాశం కూడా ఇచ్చేసినట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కుమార్తె సుస్మిత పేరిట ఏర్పాటు చేసిన కొత్త నిర్మాణ సంస్థలో చిరంజీవి సినిమా చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. ఆ సంస్థ నిర్మించే తొలి చిత్రానికి కల్యాణ్‌కృష్ణ దర్శకత్వం వహించనున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన విషయాలేం బయటకు రాలేదు. అందుతున్న సమాచారం మేరకు ఈ సంస్థ తొలి చిత్రాన్ని తెరకెక్కించే బాధ్యతను మోహన్‌రాజాకు అప్పగించినట్లు తెలుస్తున్నది. స్క్రిప్ట్ నెరేషన్ పూర్తయిందని, చిరంజీవి కూడా పచ్చజెండా ఊపేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన వివరాలు వెల్లడికానున్నాయ్.



# ఆలోచనా ధోరణి మారాలి

ఆధునిక సమాజంలో శరీరాకృతి, వర్ణం ఆధారంగా కనబరిచే వివక్షను అంతం చేయాలని కోరింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. బాడీషేమింగ్ (శరీరాకృతిని అవహేళన చేయడం) అత్యంత హేయమైన చర్య అని ఆమె అభిప్రాయపడింది. అందం, వర్ణం వంటి విషయాలతో సంబంధం లేకుండా మంచి గుణం ఆధారంగానే వ్యక్తులకు విలువనివ్వాలని చెప్పింది. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన ఈ మరాఠి సుందరి ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో మంచి అవకాశాలను దక్కించుకుంటున్నది. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి డాలీసింగ్‌కు మద్దతుగా మృణాల్ ఠాకూర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలపై సోషల్ మీడియాలో ప్రశంసలొస్తున్నాయి. శారీరక ఆకృతిలో క్రమంగా చోటు చేసుకునే హెచ్చుతగ్గుల వల్ల తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని డాలీసింగ్ సోషల్‌మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఆమెకు మద్దతుగా నిలిచింది మృణాల్ ఠాకూర్. 'శరీరాకృతిపై చేసే అవహేళన క్షమించరానిది. ఈ విషయంలో ప్రజల ఆలోచనా ధోరణి మారాలి. శరీరం గురించి కాదు మంచి మనసు గురించి మాత్రమే ఆలోచించాలి' అని మృణాల్ ఠాకూర్ పేర్కొంది.

# మా కలలన్నీ వాడికోసమే

నటి యామి గౌతమ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యధర్ సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఆ బాబుకి 'వేదవిద్' అని నామకరణం చేసినట్టు ఆయన ఆ పోస్ట్‌లో తెలియజేశారు. ఈ విషయంపై యామి గౌతమ్ కూడా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. 'ఇప్పటి వరకూ ఒక ప్రయాణం.. ఇక నుంచి మరో ప్రయాణం. నా బిడ్డను తొలిసారి చూసుకున్నప్పుడు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేదు. ఇక మా జీవితం వాడికోసమే. మా కలలన్నీ వాడికోసమే. మా కుటుంబానికే కాక, దేశానికే గర్వకారణం అయ్యేలా వాడ్ని పెంచుతాను. వాడెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నా' అంటూ పేర్కొన్నది యామి గౌతమ్. తల్లి అయిన యామి గౌతమ్‌కి అభిమానులేకాక, సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతున్నారు.





# మరోసారి కాంబో..!


ఇటీవలే విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడని తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో స్పందన రాబట్టలేకపోయింది. ఇక విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న పాన్ ఇండియా స్పై యాక్షన్ ఫిల్మ్‌పై ఫోకస్ పెట్టాడు. 2020లో నిర్మాత కేదార్ సెలగం శెట్టి విజయ్ దేవరకొండ హీరోగా సుకుమార్ డైరెక్షన్‌లో ఓ సినిమా ప్రకటించారని తెలిసిందే. అయితే అప్పటి నుంచి ఈ సినిమా అప్‌డేట్ ఏమీ బయటకు రాలేదు. తాజాగా ఆనంద్ దేవరకొండ లీడ్ రోల్‌లో నటిస్తున్న గం గం గణేశా క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ సెషన్‌లో విజయ్‌సుకుమార్ సినిమా మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ మూవీ గురించి తాజా సెషన్‌లో కేదార్ సెలగం శెట్టి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ ట్రాక్‌పైనే ఉందని, సుకుమార్ పుష్ప 2, ఆర్‌సీ 17 సినిమాలు పూర్తి చేసిన తర్వాత విజయ్ దేవరకొండ ప్రాజెక్ట్ మొదలవుతుందని క్లారిటీ ఇచ్చేశారు. ఈ అప్‌డేట్‌తో ఓ వైపు విజయ్ దేవరకొండ.. మరోవైపు సుకుమార్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వీడీ 12ప్రస్తుతం వైజాగ్‌లో భారీ షెడ్యూల్ షూట్ కొనసాగుతుంది. ఈ షెడ్యూల్ నెల రోజులపాటు కొనసాగనుందట. మరోవైపు టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వంలో VD14 మూవీ ప్రకటించాడు. మరోవైపు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా తో సినిమా చేస్తున్నాడు.

# విమాన ప్రయాణికులకు బంపర్ ఆఫర్.....



మీరు రూపే క్రెడిట్ లేదా డెబిట్ కార్డు కలిగి ఉన్నారా? మీరు ఎక్కువగా విదేశాలకు వెళ్తుంటారా? అయితే మీకో గుడ్ న్యూస్. మీరు ఈ రూపే డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను వినియోగించి లావాదేవీలు జరిపితే మీకు 25శాతం ప్రత్యేక క్యాష్ బ్యాక్ ను అందిస్తున్నట్లు ఎన్‌పీసీఐ ఆధ్వర్యంలో పనిచేసే రూపే ప్రకటించింది. పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉండే ఈ ఆఫర్ ను రూపే కార్డు వినియోగదారులు వాడుకోవచ్చు. కెనడా, జపాన్, స్పెయిన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని డిస్కవర్ నెట్‌వర్క్ లేదా డైనర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్‌లో కార్డ్‌లను అంగీకరించే వ్యాపారుల వద్ద పాయింట్-ఆఫ్-సేల్ కొనుగోళ్లపై 25% క్యాష్‌బ్యాక్ అందుకుంటారు. ఈ ఆఫర్ మే 15, 2024 నుంచి జూలై 31, 2024 వరకు మాత్రమే చెల్లుబాటులో ఉంటుంది. ఆఫర్ వ్యవధిలో కార్డ్‌కి ఒక్కో లావాదేవీకి గరిష్ట క్యాష్‌బ్యాక్ మొత్తం రూ. 2,500 వస్తుంది. ఈ వేసవిలో ప్రపంచవ్యాప్తంగా ఉత్తేజకరమైన గమ్యస్థానాలను అన్వేషించే భారతీయ ప్రయాణికుల పెరుగుదలను తాము చూస్తున్నామని ఎన్పీసీఐ ప్రొడక్ట్స్ చీఫ్ కునాల్ కళావతి అన్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగా, రూపే క్రెడిట్, డెబిట్ కార్డ్‌లకు పెరుగుతున్న జనాదరణకు తగి ఇవిధంగా, రూపే క్యాష్‌బ్యాక్ క్యాంపెయిన్ ను తీసుకొచ్చామన్నారు. అంతర్జాతీయ అంగీకార నెట్‌వర్క్‌తో, తమ కస్టమర్‌లకు సాటిలేని ప్రయోజనాలతో సురక్షితమైన లావాదేవీలను అందించాలని తాము లక్ష్యంగా ఆవెు వివరించారు. గత నెలలో, రూపే తన అంతర్జాతీయ రూపే జేసీబీ డెబిట్, క్రెడిట్ కార్డ్ హోల్డర్లందరికీ ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. రూపే జేసీబీ డెబిట్, క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించే కస్టమర్‌లు ఇప్పుడు ఇండోనేషియా, మలేషియా, సింగపూర్, శ్రీలంక, థాయ్‌లాండ్, వియత్నాం, స్పెయిన్ యూఎస్‌ఏలోని ఎనిమిది దేశాలలోని రిటైల్ స్టోర్‌లలో చేసిన కొనుగోళ్లపై 25% క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చు.

## టాప్ లేపుతున్న రైల్వే స్టాక్.. ఏడాదిలో 170శాతానికి పైగా వృద్ధి..



స్టాక్ మార్కెట్లో ఎప్పుడు ఏ స్టాక్ హైక్ అవుతుందో.. ఎప్పుడు ఏ స్టాక్ కిందికి దిగిపోతుందో అంచనా వేయడం అంత సులువు కాదు. దాని మీద మంచి అవగాహన, నైపుణ్యం ఉన్న వారే కాస్త చెప్పగలుగుతారు. అది కూడా కచ్చితంగా చెప్పలేరు. అయితే ఓ మల్టీబ్యాగర్ రైల్వే స్టాక్ ఇటీవల 52 వారాల గరిష్టానికి ఎగబాకింది. ఆ స్టాక్ పేరు టైటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్. దీని షేర్ దర గత శుక్రవారం దాదాపు 8 శాతం లాభపడి బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,308.95కి చేరుకుంది. గత ఏడాది కాలాన్ని ప్రామాణికంగా తీసుకున్నా ఈ మల్టీబ్యాగర్ ధర దాదాపు 170శాతానికి పైగా పెరిగింది. రైజింగ్ రైల్వే క్యాపెక్స్ ఎర్నింగ్ ఔట్‌లుక్‌ను ఎత్తివేయడం కూడా ఈ టైటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్ లాభాలకు దారితీసింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఈ షేర్ పరిస్థితి ఎలా ఉండే అవకాశం ఉంది? పెట్టుబడి దారులు దీనివైపు చూడొచ్చా? నిపుణులు ఏం చెబుతున్నారు? తెలుసుకుందాం రండి.. 2024 ఆర్థిక సంవత్సరానికి, టైటాగఢ్ రైలు సిస్టమ్స్ లిమిటెడ్ రూ. 3,853 కోట్ల ఆదాయం సాధించింది. గతంలో పోల్చితే 38.58 శాతం మెరుగుపడింది. నివేదించింది. 297 కోట్ల నికర లాభం చూపిస్తూ.. 7.71 శాతం వృద్ధి సాధించినట్లు ఓ నివేదికలో స్పష్టం చేసింది. గత 5 సంవత్సరాల్లో, టైటాగఢ్ రైల్ సిస్టమ్స్ ఆదాయం 21.02 శాతం సీఏజీఆర్ (కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్, %జుఎఙ్ఖు% 28.50 శాతం సీఏజీఆర్), పన్నుకు ముందు లాభం 44.51 శాతం సీఏజీఆర్ పెరిగింది. కొత్తగా రూ. 14,750 కోట్ల విలువైన ఆర్డర్ బుకింగ్‌తో గత ఆర్థిక సంవత్సరాన్ని ముగించింది, ప్యాసింజర్ రోలింగ్ స్టాక్ ఈ ఆర్డర్ బుక్‌లో 46 శాతం కలిగి ఉంది.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్....!




పసిడి ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. నిన్నటి ధరలతో పోలిస్తే, ఈరోజు ధరలు తగ్గాయి.. తులం బంగారం పై 10 రూపాయలు తగ్గగా,కిలో వెండి పై 100 రూపాయలు తగ్గింది.ఈరోజు హైదరాబాద్ లో బంగారం 22 క్యారెట్ల ధర రూ. 68,390, 24 క్యారెట్ల ధర రూ.74,610 వద్ద కొనసాగుతుంది. అలాగే కిలో వెండి ధర రూ. 96,400 వద్ద ఉంది.. ఈరోజు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.68,390, ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.74,610 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,390 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.74,610 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,490 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.74,720. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.68,540 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.74,760 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.68,390, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.74,610 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.. ఇక వెండి విషయానికొస్తే.. బంగారం తగ్గితే , వెండి భారీగా తగ్గింది .. చెన్నై లో 96,400 ముంబైలో 92,900 ఢిల్లీలో 92,900 బెంగుళూరు లో 92,600, అదే విధంగా హైదరాబాద్ లో 96,400 వద్ద కొనసాగుతుంది.. మరి రేపు మార్కెట్ లో ధరలు ఎలా ఉంటాయో చూడా.

# హెచ్‌డీఎఫ్‌సీ నయా క్రెడిట్ కార్డ్ లాంచ్.....!



ప్రస్తుత రోజుల్లో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ వినియోగదారులకు కొత్త సౌకర్యాలను అందిస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో బ్యాంకులు అందించే క్రెడిట్ కార్డులు చెల్లింపుల విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. తాజాగా ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ పేరుతో కొత్త డిజిటల్ క్రెడిట్ కార్డ్‌ను పరిచయం చేసింది. వినియోగదారులకు వారి జీవనశైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రయోజనాలను అందించడానికి సౌలభ్యాన్ని అందిస్తోంది. వినియోగదారులు కార్డ్ నుండి అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వాటిలో కొన్ని క్యాష్ బ్యాక్, కార్డ్ డిజైన్లను వ్యక్తిగతీకరించడం, వారి ప్రాధాన్య బిల్లింగ్ సైకిల్ తేదీని ఎంచుకోవడం వంటి ఉన్నాయి. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డు గురించి వివరాలను తెలుసుకుందాం. డైనింగ్ %౮% వినోదం, ప్రయాణం, కిరాణా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ వంటి వివిధ వర్గాల నుండి ఏదైనా రెండు ప్యాక్‌ల ఎంపికపై 5 శాతం క్యాష్ బ్యాక్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, పేజాప్ నుంచి ఏదైనా ఒక ఇ-కామర్స్ వ్యాపారి ఎంపికపై 3 శాతం క్యాష్ బ్యాక్. అన్ని ఇతర ఖర్చులపై 1 శాతం అపరిమిత క్యాష్ బ్యాక్.

## బ్యాంకు ఖాతాదారులకు ఎస్బీఐ హెచ్చరిక.....



భారత్ లో బ్యాంకుల దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఎస్బీఐ నుంచి నిత్యం కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్ జరుగుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో కొందరు సైబర్ నేరగాళ్లు ఎస్బీఐ ఖాతాలను చోరీ చేస్తూంటారు.మాయమాటలు, కొన్ని మెసేజ్ లు పంపి డబ్బును కొట్టేస్తుంటారు. ఈ నేరగాళ్ల బారి నుంచి తప్పించుకోవడానికి బ్యాంకు పటిష్ట సెక్యూరిటీని ఏర్పాటు చేస్తూ ఉంటుంది. అయినా కొందరు నేరగాళ్లు కొత్త కొత్త ఐడియాలతో ఎస్బీఐ ఖాతాదారులను మోసం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా కొత్త తరహాలో మోసం చేస్తున్నట్లు బ్యాంకు గుర్తించింది. అదేంటంటే? చాలా మందికి ఎస్బీఐ తో మొబైల్ లింక్ అయి ఉంది. కొన్ని ఫైనాన్స్ వ్యవహారాలన్నీ మొబైల్ తోనే నడిపిస్తూ ఉంటారు. ఈ క్రమంలో కొందరు సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాదారులు మొబైల్ నెంబర్లు తెలుసుకొని వాటికి కొన్ని మెసేజ్ లు పంపిస్తూ ఉంటారు. గతంలోకొన్ని కాల్స్ చేసిన ఓటీపీ, బ్యాంకు అకౌంట్ నెంబర్ తెలుసుకునేవారు. ఆ తరువాత కొన్ని టెక్స్ట్ మెసెజ్ పంపించి వాటిని ఓపెన్ చేయాలని చెప్పేవారు. దీంతోచాలా మంది అలా ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకున్నారు. కొత్తగా apk పేరిట కొన్ని మెసేజ్ లు వస్తున్నట్లు బ్యాంకు గుర్తించింది. ఇలా కొందరు మెసేజ్ పంపించి.. మీకు బ్యాంకు రివార్డు పంపించిందని, వాటిని ఓపెన్ చేయడం ద్వారా బ్యాంకులో యాడ్ అవుతాయని కొందరు చెబుతున్నారు. అయితే అలాంటి మెసేజ్ లు ఓపెన్ చేయొద్దని బ్యాంకు ఖాతాదారులకు యాజమాన్యం హెచ్చరిస్తోంది.

## ప్రొడక్ట్ ల కీలక పరీక్షలో 'పతంజలి' ఫెయిల్..




భారత్ లో అత్యంత జనాదరణ పొందిన ప్రొడక్ట్ లో 'పతంజలి ప్రొడక్ట్స్' ఒకటి. ఇండియాలోనే కాదు.. విదేశాలకు కూడా పతంజలి తమ ప్రొడక్ట్ ను ఎగుమతి చేస్తుంటుంది. కొవిడ్ సమయంలో పతంజలి ఆయుర్వేదిక్ ప్రొడక్ట్ కు మార్కెట్ లో తీవ్ర కొరత ఏర్పడిందంటే వాటి వాడకం ఎంత మేరకు ఉందో అర్థం అవుతుంది. అయితే, వాటిలో నాణ్యత సరిగా ఉండడం లేదని చాలా సార్లు ఆరోపణలు వస్తూనే ఉంటాయి. కొన్ని సార్లు అవి రుజువవుతుంటాయి కూడా.. 2019లో జరిగిన కేసుకు సంబంధించి అసిస్టెంట్ మేనేజర్ సహా ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ పిథోర్గఢ్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. పతంజలి సోయా పప్పు ఆహార పరీక్షలో విఫలమైనందుకు ఆయుర్వేద లిమిటెడ్ కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. పిథోర్గఢ్లోని బెరినాగ్లోని మెయిన్ మార్కెట్ లో లీలా ధార్ పాఠక్ దుకాణంలో సోన్ పాపిడీ (స్వీట్) గురించి ఆందోళనలు వ్యక్తం కావడంతో ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్ 2019, అక్టోబర్ 17న తనిఖీలు చేపట్టారు. నమూనాలు సేకరించి రాంనగర్ లోని కనాహా జీ డిస్ట్రిబ్యూటర్ కు, హరిద్వార్ లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ కు నోటీసులు జారీ చేశారు. ఉధమ్ సింగ్ నగర్ లోని రుద్రాపూర్ లోని స్టేట్ ఫుడ్ అండ్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ లో 2019, మే 18న ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు. సోని పాపిడీ స్వీట్ నాణ్యతగా నాణ్యత లేదని రాష్ట్ర ఆహార భద్రత శాఖకు ల్యాబ్ నుంచి 2020, డిసెంబర్ న నివేదిక అందింది. దీంతో వ్యాపారవేత్త లీలా ధార్ పాఠక్, డిస్ట్రిబ్యూటర్ అజయ్ జోషి, పతంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్ పై కేసులు నమోదయ్యాయి. విచారణ అనంతరం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006లోని సెక్షన్ 59 ప్రకారం పాఠక్, జోషి, కుమార్ కు ఆరు నెలల జైలు శిక్ష, రూ. 5,000, రూ. 10,000, రూ. 25,000 జరిమానా విధించింది.

## ఆ కూలర్స్‌పై నమ్మలేని తగ్గింపులు



ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు ప్రతిరోజూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండల నుంచి రక్షణ కోసం ఇంటికి వచ్చినా ఉక్కబోతతో ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి ఎండవేడిమి నుంచి ఉపశమనానికి తక్కువ బడ్జెట్‌లో అందుబాటులోకి వచ్చే ఎయిర్ కూలర్స్‌ను అంతా ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో ఇబ్బడిముబ్బడిగా ఉన్న కంపెనీల నేపథ్యంలో మంచి కంపెనీ ఎయిర్ కూలర్స్ కోసం ఆన్‌లైన్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థ అమెజాన్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ముఖ్యంగా కూలర్లపై ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. అమెజాన్‌లో చిన్న గదుల కోసం కాంపాక్ట్ మోడల్‌ల నుంచి విశాలమైన ప్రాంతాలను చల్లబరుస్తుంది సామర్థ్యం ఉన్న పెద్ద, మరింత శక్తివంతమైన యూనిట్‌ల వరకు చాలా కూలర్ మోడల్స్ అందుబాటులో ఉన్నాయి. స్పీడ్ సెట్టింగ్‌లు, రిమోట్ కంట్రోల్‌లు, ఎనర్జీ సేవింగ్ ఫంక్షన్‌ల వంటి వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచే ది బెస్ట్ కూలర్స్ గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెజాన్ ఆఫర్‌ల ద్వారా లభించే క్రాంప్టన్ ఓజోన్ రాయల్ 55 లీటర్ల డిసెర్ట్ ఎయిర్ కూలర్ మంచి పనితీరుతో పాటు సౌలభ్యం కోసం తొలి ఎంపికగా నిలుస్తుంది. అతి పెద్ద ఐస్ చాంబర్‌తో పాటు అధిక సాంద్రత కలిగిన హనీ నెస్ట్ ప్యాడ్‌లను కలిగి ఉంటుంది. దీని ఎవర్లాస్ట్ పంప్ చివరి వరకు నిర్మించడం వల్ల తేమ నియంత్రణ ఫంక్షన్ తీవ్రమైన పరిస్థితులలో కూడా సౌకర్యవంతమైన వాతావరణాన్ని అనుమతిస్తుంది. ఆటోఫిల్, డ్రెయిన్ ఫంక్షన్ దాని సౌలభ్యాన్ని జోడిస్తుంది. ఈ ఎయిర్ కూలర్ ధర రూ. 7,999గా ఉంది. సింఫనీ డైట్ 12టీ పర్సనల్ టవర్ ఎయిర్ కూలర్ అమెజాన్ వేసవి ఆఫర్‌లలో అద్భుతమైన ఎంపిక. ఇది తక్కువ విద్యుత్ వినియోగాన్ని కొనసాగిస్తూ సమర్థవంతమైన శీతలీకరణను అందించడానికి శక్తివంతమైన బ్లోవర్‌తో ఐ-ప్యూర్ టెక్నాలజీ ఆధారంగా పని చేస్తుంది. సొగసైన డిజైన్ చిన్న, మధ్య తరహా గదులలో వ్యక్తిగత ఉపయోగం కోసం అనువుగా ఉంటుంది. ఇందులో కూడా హనీ నెస్ట్ కూలింగ్ ప్యాడ్ గాలి నాణ్యతను పెంచుతుంది. ఈ కూలర్ ఇది పర్యావరణ అనుకూలమైనది నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అమెజాన్‌లో ఈ కూలర్‌ను రూ. 5791కు సొంతం చేసుకోవచ్చు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థ అమెజాన్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ముఖ్యంగా కూలర్లపై ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. అమెజాన్‌లో చిన్న గదుల కోసం కాంపాక్ట్ మోడల్‌ల నుంచి విశాలమైన ప్రాంతాలను చల్లబరుస్తుంది సామర్థ్యం ఉన్న పెద్ద, మరింత శక్తివంతమైన యూనిట్‌ల వరకు చాలా కూలర్ మోడల్స్ అందుబాటులో ఉన్నాయి.

# బిజెపి అభ్యర్థి అభిజిత్ గంగోపాధ్యాయ ఒక్క రోజు ప్రచారంపై వేటు



న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై చౌకబారు వ్యాఖ్యలు చేసినందుకుగాను ఎన్నికల సంఘం బిజెపి అభ్యర్థి అభిజిత్ గంగోపాధ్యాయను 24 గంటలపాటు ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా ఆంక్ష విధించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వు ప్రతిని బిజెపి చీఫ్ నడ్డాకు కూడా పంపారు. ఇదివరలో ఉల్లంఘించిన మాదిరిగానే మళ్లీ గంగోపాధ్యాయ ఉల్లంఘించారని ఈసి పేర్కొంది. మహిళల గౌరవాన్ని, హుందాతనానికి భంగం కలిగించే ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించినప్పటికీ అభిజిత్ గంగోపాధ్యాయ దానిని పదేపదే ఉల్లంఘిస్తున్నారని పేర్కొంది. అభిజిత్ గంగోపాధ్యాయ ఇటీవల కోల్కతా హైకోర్టు జడ్జీ పదవికి రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. పైగా లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయన మే 15న హాల్దియాలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని లక్ష్యం చేసుకున్నారు.

ఆమె అసలు ఆడదేనా అన్నట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే విధంగా ఉండినాయి. ఈసి దీనిని మహిళా గౌరవంపై ప్రత్యక్ష దాడిగా పరిగణించింది.

# ప్రధాని మోడీని కడిగిపారేసిన సిఎం స్టాలిన్




చెన్నై: ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఒడిశా ఎన్నికల ర్యాలీలో తమిళులను కించపరిచేలా మాట్లాడినందుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తప్పుపట్టారు. మోడీ ఎన్నికల ప్రచారంలో మాయమైన ఒడిశాలోని జగన్నాధుని కోశాగారం తాళం చెవులు తమిళనాడుకు వెళ్లాయన్నారు. మోడీ కావాలనే తమిళులను కించపరిచేలా ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తూర్పారబట్టారు. ఓట్ల కోసం ప్రధాని ఇంత నీచానికి ఒడిగడతారా? అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ తమిళులను కించపరిచే విధానం మానుకోవాలని అన్నారు. మోడీ తమిళులపై తప్పుడు కూతలు కూసిన మరునాడే స్టాలిన్ కడిగిపడేశారు. ప్రధాని మోడీ ఒడిశా ప్రభుత్వాన్ని కూడా విమర్శిస్తూ 'నవీన్ పట్నాయక్ నేతృత్వ ప్రభుత్వంలో పురీలోని జగన్నాథుడు కూడా సురక్షితంగా లేరు, ఆరేళ్లుగా జగన్నాథుని రత్న భండార్(కోశాగారం) తాళం చెవులు కనిపించకుండా పోయాయి' అన్నారు. రత్న భండార్ తాళం చెవులపై జ్యుడీషియల్ కమిషన్ నివేదికను కూడా ఒడిశా ప్రభుత్వం తొక్కేసిందని మోడీ ఆరోపించారు. జూన్ 10 తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ నివేదికను బహిరంగ పరుస్తామని మోడీ అన్నారు. ఈ సందర్భంగా మోడీ జగన్నాథ స్వామి దేవాలయం కోశాగారం తాళం చెవులు తమిళనాడుకు వెళ్లాయని ఆరోపించారు. దీనిపై స్టాలిన్ ప్రధాని మోడీని ఉతికిపారేశారు. ఒడిశా, తమిళనాడు సంబంధాలను మోడీ దెబ్బతీస్తున్నారని అన్నారు. అంటే మోడీ తమిళులను దొంగలుగా చిత్రీకరించాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తమిళులపై మోడీకి అంత కసెందుకని కూడా స్టాలిన్ నిలదీశారు.

# బెంగళూరులో రేవ్ పార్టీ - కాకానిని టార్గెట్ చేసిన సోంరెడ్డి



విజయవాడ: దేశ వ్యాప్తంగా కలకలం రేపిన బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారం.. ఏపీ రాజకీయాల్లో దుమారం రేపింది. రాజకీయ నాయకుల ఆరోపణలు.. ప్రత్యారోపణలు తారా స్థాయికి చేరాయి. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో సంచలనాత్మకంగా మారింది. బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీసమీపంలోని ఓ ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీలో వైసీపీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్టికర్‌తో కారు పాస్ పోర్టు చిక్కాయని, ఆ కారు తనది కాదని చెబుతున్నారని, ఇక్కడ దొరికిన గ్యాంగ్‌కు రింగ్ మాస్టార్ కాకాణి అని టీడీపీ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బెంగళూరు రేవ్ పార్టీపై స్పందించిన ఆయన మంగళవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. సంచలన ఆరోపణలు చేశారు. "నకిలీ కల్తీ మద్యం కేసు, కోర్టులో ఫైల్స్ మాయమైన కేసులో తప్పు ఒప్పుకో లేదు నువ్వు.. రేవ్ పార్టీలో కూడా నాకు సంబంధం లేదని చెప్పక ఏమి అంటావ్" అని మండిపడ్డారు. రేవ్ పార్టీలో బెంగుళూరు డ్రగ్స్, కొకైన్ దొరికాయని, పోలీసులకు దొరికిన నలుగురు . నటోరియస్ డ్రగ్స్ నిందితులని, ఆ నలుగురు ఓ గ్యాంగ్ అని, ఫామ్ హౌస్ యజమాని గోపాల్ రెడ్డి మంత్రి కాకాణికి మంచి మిత్రుడని సోమిరెడ్డి ఆరోపించారు. రేవ్ పార్టీతో సంబంధం లేనప్పుడు అక్కడ కారు స్టిక్కర్, పాస్ పోర్టు ఎందుకు దొరికాయని ప్రశ్నించారు. నకిలీ పత్రాలు, నకిలీ మద్యం తయారీలో కాకాణికి సంబంధాలు ఉన్నాయన్నారు. ఐదు రాష్ట్రాల అంతరాష్ట్ర ముఠాతో కలిసి ఆయన పని చేశారని, ఈ కేసులో కేంద్రం జోక్యం చేసుకోవాలని అన్నారు. అక్రమ మైనింగ్, శాండ్, రెడ్ శాండిల్ స్మగ్లింగ్ అనేక అసాంఘిక కార్యకలాపాలతో కాకాణికి సంబంధాలు ఉన్నాయని, ఆయనపై ఒక పుస్తకం రాయవచ్చునని అన్నారు. సంఘ విద్రోహ శక్తులతో సంబంధం ఉన్నవ్యక్తి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అమెరికా యువతను మత్తెకిస్తున్న బోర్గ్ డ్రింక్




వాషింగ్టన్: అమెరికాలో కొత్త కొత్త వెర్రులు తలెత్తుతుంటాయి. ఇప్పుడు 'బోర్గ్'(బ్లాకవుట్ రేజ్ గ్యాలెన్) అనే కొత్త త్రాగుడు ట్రెండ్ అక్కడి యువతను కైపెక్కిస్తోంది. వివిధ హానికారక పదార్థాలతో తయారు చేసే ఈ బోర్గ్ డ్రింక్ ఇప్పుడు అమెరికా కాలేజ్ క్యాంపస్లలో ట్రెండ్ గా మారింది. అల్కాహాల్, వోడ్కా, ఎలక్ట్రోలైట్ పౌడర్, కొన్ని ఫ్లేవర్స్ కలిపి దీనిని తయారుచేస్తుంటారు. సులువుగా త్రాగేలా తీయటి పానీయంగా దీనిని తయారుచేస్తారు. కానీ ఇది తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది. కొందరిలో వాంతులు, ఫిట్స్ వంటివి తలెత్తవచ్చు. అంతేకాక దీర్ఘకాలంలో గుండె, మెదడు సంబంధిత సమస్యలకు దారితీయవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర బోర్గ్ డ్రింక్ ప్రాచుర్యంలోకి రాడానికి ప్రధానంగా సోషల్ మీడియా కారణం. ఈ బోర్గ్ త్రాగుడు ట్రెండ్ 2022లో వెలుగుచూసింది. అయితే క్రమంగా అమెరికా అంతటా వ్యాపించింది. కాగా దీనిపై స్థానిక ప్రభుత్వాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అవగాహన సదస్సులు నిర్వహించడంతో కాస్త అదుపులోకి వచ్చిందని తెలుస్తోంది.

# ఇది తెలంగాణ దశాబ్ది.. కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్: తెలంగాణ మాజీ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. "కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది" అంటూ ట్వీట్ చేశారు. ఆరున్నర దశాబ్దాల పోరాటం, మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు, వేల బలిదానాలు, త్యాగాలు, ఉద్యమ సేనాని అకుంఠిత దీక్షతో ఉద్యమం విజయతీరాలకు చేరి స్వరాష్ట్రం సాక్షాత్కారమైందని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడే ప్రజాపాలకుడిగా



స్వతంత్ర భారతదేశం మునుపెన్నడూ చూడని అభివృద్ధి నమూనా ఆవిష్కారం అయిందని తెలిపారు. పల్లె, పట్నం తేడా లేకుండా ప్రగతి రథం పరుగులు తీసిందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ఐటీ ఎగుమతుల వరకు రికార్డులు బద్దలయ్యాయని కేటీఆర్ వివరించారు. గుండెల నిండా జై తెలంగాణ నినాదం నింపుకుని గంగా జమునా తెహజీబ్ కు సాక్షీభూతంగా నిలిచామని తెలిపారు.

# పత్తి విత్తనం .. బంగారమాయే! మార్కెట్లో డీలర్ల మాయాజాలం



ఉమ్మడి ఆదిలాబాద్ : తెల్ల బంగారం పండించే పత్తి రైతన్న విత్తనాలు దొరక్క నల్ల బజారులో మోసపోతున్నాడు. కంపెనీలు, డీలర్ల మాయాజాలంలో చిక్కి విత్తనాల కొనుగోలు దశలోనే దుకాణాల ముందు పడిగాపులతో పడరాని పాట్లు పడుతున్నాడు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను బడా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించినా అధికారులు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నారు. అహరహరం శ్రమించి తెల్ల బంగారం పండించిన రైతులు మొన్నటి వరకు మార్కెట్లో ధర లేక అవస్థలు పడితే... ఇప్పుడు విత్తనాలు దొరక్క దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

**తొలకరికి ముందే రోడ్డెక్కిన రైతులు**

తెలంగాణలోని అత్యధికంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 14.40 లక్షల ఎకరాల్లో వర్షాధారంపైనే రైతులు పత్తి పంట సాగు చేస్తున్నారు. పత్తి విత్తనాల మార్కెట్ తో వేల కోట్ల వ్యాపారం చేసే పత్తి డీలర్లు, ఆయా కంపెనీలు రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకొని డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తోంది. దుక్కి దున్ని భూములు చదును చేసుకుని ఉత్సాహంగా రైతులు విత్తనాల కోసం వెళితే.. మార్కెట్లో నో స్టాక్ బోర్డులు చూసి నిరాశకు లోనవుతున్నారు. ఒక ఎకరానికి రెండు బ్యాగులు అవసరమయ్యే పత్తి విత్తన బ్యాగులు దొరక్క అవస్థలు పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో లైసెన్సు కలిగిన 1462 విత్తన దుకాణాలు ఉన్నాయి. రాశి- 659 రకం పత్తి వంగడం సాగు చేసిన రైతులు ఆశాజనకంగా దిగుబడులు సాధించారు. ఈసారి అదే కంపెనీ విత్తనాలు కావాలని ఎగబడడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని డీలర్లు విత్తనాల కొరత ఉందంటూ ప్రత్యామ్నాయ విత్తనాలు అంటగడుతున్నారు.

**గతంలో నకిలీ విత్తనాలతో మోసం..**

గతంలో ఆర్భాట ప్రచారానికి మోసపోయి అవే కంపెనీల విత్తనాలు సాగు చేసి నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఈసారి నూటికి 80 శాతం మంది రైతులు రాశి 659కంపెనీ పత్తి విత్తనాలు కావాలని డిమాండ్ చేస్తుండగా మార్కెట్లో దొరకని పరిస్థితి. ఆదిలాబాద్ జిల్లాలోనే 10 లక్షల 50 వేల విత్తనాల బ్యాగులు అవసరమని అధికారులు గుర్తించగా, కేవలం 1,35,000 బ్యాగులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని బుకాయిస్తున్నారు. తమ జీవితాలతో ముడిపడి ఉన్న పత్తి విత్తనాల కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బడా రైతులు పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించి ఆ తర్వాత తొలకరి వానలు పడగానే రైతులకు ఐదు రేట్లు అధికంగా ధర వసూలు చేసి అంటగట్టే అవకాశం పొంచి ఉంది. మంగళవారం ఆదిలాబాద్ మార్కెట్లో రైతులు రాశి విత్తనాల కోసం రోడ్డెక్కి నిరసన చేయాల్సి వచ్చింది.

**సీడ్ ప్రాసెసింగ్ లో ఆలస్యం..**

పత్తి విత్తన కంపెనీలు సీడ్ ప్రాసెసింగ్, జెర్మినేషన్ పరీక్షలు, ఆ తర్వాత విత్తన శుద్ధి, ప్యాకింగ్, సర్కారు అనుమతి తదితర విధివిధానాలు పాటించాల్సి ఉంటుంది. ఇవన్నీ పూర్తి చేసిన తర్వాతే విత్తనాలు బయట మార్కెట్లోకి ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. జూన్ రెండవ వారం వరకు రైతులు ఓపిక పడితేనే మంచిది. రెండో వారంలోనే భూమిలో తేమశాతాన్ని బట్టి విత్తనాలు విత్తు కోవాలి. పత్తి విత్తనాల కొరతపై జిల్లా కలెక్టర్ తో సంప్రదించి నియంత్రణ చర్యలు చేపడుతాం. రైతులు సర్టిపై చేసిన ప్రత్యామ్నాయ విత్తనాలను కూడా కొనుగోలు చేస్తే మంచిది.

**ప్రతి రైతుకు కూపన్లు జారీ చేయాలి...**

గుజరాత్ తర్వాత తెలంగాణలోని అత్యధికంగా పత్తి పంట సాగవుతోంది. హరి ప్రణాళికలోనే ముందస్తుగా విత్తనాల నియంత్రణపై కట్టడి చేయాల్సి ఉంటుంది. బలహీన రైతులకు విత్తనాలు దురగాలంటే పాసుబుక్కుల ఆధారంగా కూపన్లు జారీ చేసి అందరికీ డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలు అందించాలి. అధికారులు కూడా రైతుల్లో అవగాహన చైతన్యం పెంపొందించాలి.

# తెలంగాణ పది యూనివర్శిటీలకు ఇన్ ఛార్జీ వైస్ ఛాన్సలర్స్ నియామకం

హైదరాబాద్: తెలంగాణలోని పది ప్రభుత్వ యూనివర్సిటీల వీసీల పదవీకాలం మంగళవారంతో ముగిసింది. కొత్త వీసీల నియామకానికి సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, జవహర్ లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల ఇన్ ఛార్జీ వైస్ ఛాన్సలర్స్ లను నియమిస్తూ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఇంచార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు**

ఉస్మానియా యూనివర్సిటీ : దాన కిషోర్
జేఎన్టీయూ కి : బుర్ర వెంకటేశం
కాకతీయ యూనివర్సిటీ : కరుణ వాకాటి
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ : రిజ్వి
తెలంగాణ వర్సిటీ : సందీప్ సుల్తానియా



పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ : శైలజ రామయ్యర్
మహాత్మా గాంధీ యూనివర్సిటీ : నవీన్ మిట్టల్
శాతవాహన యూనివర్సిటీ : సురేంద్ర మోహన్
పాలమూరు యూనివర్సిటీ : నదీం అహ్మద్
జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ : జయేష్

# నా కుటుంబాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు: స్వాతి మాలీవాల్

న్యూఢిల్లీ : ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్ ఆరోపించారు. దీనివల్ల తన కుటుంబానికి ప్రమాదముందన్నారు. తనపై జరిగిన దాడి విషయంలో విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలైన వాహన నెంబర్లు మొదలైన వాటిని లీక్ చేయడాన్ని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా మాట్లాడుతూ " నేను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఢిల్లీ మంత్రులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నా మీద నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. అది తప్పుడు కేసని కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com